
# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

[redacted]

[redacted]

[redacted]

Bulk Rate
US Postage
Paid

[redacted]

JULY 1997

Address Correction Requested

[redacted]



# ABSON IMPORTS, INC.


1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com


On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***

abson imports
1628 Oaktree Rd
wood ave
HWY 27
Exit 131
Garden State Pkwy.
SOUTH

1096/997

# నరసింహా!

నరసింహా! నరసింహా!!
వరాహగిరి సింహా!
అరహరియై అరనరుడై వెలసిన
అభయంకర సింహా!
||నరసింహా||

చిరప్రహ్లాదుని కరుణించి
సురలమునుల పరిపాలించి
వరగర్వముతో చెరలాడే
అసురుని దునిమిన రణసింహా
||నరసింహా||

ఉగ్రరూపమా? స్వామీ!
ఆగ్రహమా! ఇది ఏమీ?
చందనచర్చల సేవలతో
శాంతించవయా ఘనసింహా!
||నరసింహా||

హిరణ్యకశిపుని మరోరూమే
మాలో పెరిగే అరిషడ్వర్గము
ఏవయ్యా నీకోరలు? ఏవీ! నీగోరులు
అరివీరభయంకరసింహా!
||నరసింహా||

–దూసి ధర్మారావు
Srikakulam, AP

## INFO ON DIABETES

s: Diabetes plagues 16 million Americans. One thousand seven hundred new cases are diagnosed each day, 625,000 new cases each year. That means at least one person is diagnosed every minute. It is the fourth-leading cause of death by disease in the United States and is accelerating through all populations, especially African-Americans, Hispanics, Native Americans and the elderly.

What's worse, half the people who have diabetes don't even know it. Many are diagnosed only when faced with heart disease, vision loss, kidney disease, stroke or nerve damage. It is critical to catch diabetes early because treatment prevents or delays these complications.

The first step is for people to ask themselves three questions: Am I overweight? Am I underactive? Am I over age 45? If the answer is yes to any of these, it's time to take the diabetes risk test:

1. My weight is at least 20 percent heavier than that recommended for a medium-framed person. If YES, give yourself 5 points.

2. I am under 65, and I get little or no exercise during a usual day. YES, 5 points.

3. I am between 45 and 64 years of age. YES, 5 points.

4. I am 65 or older. YES, 9 points.

5. I am a woman who has had a baby weighing more than 9 pounds at birth. YES, 1 point.

6. I have a sister or brother with diabetes. YES, 1 point.

7. I have a parent with diabetes. YES, 1 point.

If you score between 3 and 9 points, you're probably at low risk for diabetes now, but don't just forget about it. You may be at risk in the future. If you score 10 or more, you are at high risk and we urge you to ask your health care provider about diabetes at your next visit.

Some people with diabetes have symptoms and should contact their doctor immediately. These symptoms include extreme thirst, blurry vision from time to time, frequent urination, unusual tiredness or drowsiness, and unexplained weight loss.

For more information, call the American Diabetes Association at 800-DIABETES.

**— Alan Altschuler, chairman, Dr. Philip E. Cryer, president, Dr. Belinda Childs, R.N., C.D.E., president, health care and education, American Diabetes Association**


**NU DESIGNS**
**Where Creativity Blooms!**
**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

- *Wedding Mantapams
- *Distinctive Arches & Props
- *New Innovative Fresh Floral Design
- *Unique Hall & Stage Decorations
- *Custom Silk Floral Designs
- *Balloon Arches and Centerpieces
- *Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar **(201) 884-0885**



# తెలుగు జ్యోతి

************************************

సంపుటి:14 జూలై 1997 సంచిక:7

************************************

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1
@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju
@worldnet.att.net


**ముఖచిత్రం:**
సింగారం
—సాయికృష్ణ

## మామాట

మరో తానా సంరంభం ముగిసింది. కొన్ని క్రొత్త కార్యక్రమాలు జరిగాయి. ఈ సారి నవలపోటీలను నిర్వహించి, లక్షా యిరవై ఐదువేల రూపాయల బహుమతిని పొందిన రచయిత్రి శ్రీమతి చంద్రలతను పిలిపించడం ముదావహం. జయప్రదంగా నిర్వహించిన మన జీవిత సభ్యులు శ్రీ చందూరి మురళి తదితర ఉపసంఘ సభ్యులకు అభినందనలు. పెక్కుమంది మహాస్వాములు, ఆచార్యులు సభలనాశీర్వదించి అనేక చర్చలలో పాల్గొని నిర్మాణాత్మక సలహాలను, ఉపదేశాలనందించడం శ్లాఘనీయం. సాంస్కృతిక కార్యక్రమాలు జనరంజకంగా ఉన్నాయి. ఈ సభలను గూర్చిన సమీక్షను ముందు సంచికలలో ప్రచురిస్తాము.

సభలలో యువజనులెవ్వరూ కనపడలేదు. వారు వారి వారి కార్యక్రమాలను ఏర్పాటుచేసుకుని ప్రధానరంగం మీదకు రాలేదు. మన పిల్లలకు మన సంస్కృతిని, సారస్వతాన్ని, సమాజవిలువలను తెలియజెప్పడమనేది ఈ సభల ధ్యేయాలలో ఒకటి. కానీ వారు కనీసం కార్యక్రమాలను చూడకుండా ఉంటే పై ధ్యేయాలను సాధించడమెలాగనేది కొరుకుడుపడని పరిస్థితి. ముఖ్యంగా యిళ్లల్లో మన తెలుగుతనాన్ని గూర్చి చెప్పకపోతే బయటనుండి వారు నేర్చుకునేది అనంభవం.

వంగూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన అమెరికా కథానికల, గేయాల పోటీలలో గెలుపొందినవాటిని ఈ సంచికలో ప్రచురిస్తున్నాము. మొదటి బహుమతి పొందినకథ ఎంతో బాగుంది. మనుష్యులందరూ ఒకటేనని, తమ స్వార్థంకోసం కొందరు వారిలో వైషమ్యాలను, వర్గవిబేధాలను సృష్టిస్తారని చాలా గొప్పగా చెప్పారు శ్రీ మందపాటి సత్యంగారు. యవ్వనంలో అడుగిడుతున్న ప్రాణిలో కలుగుతున్న అలజడులను సున్నితంగా స్పృశించారు శ్రీ నారాయణస్వామిగారు రెండవ బహుమతి పొందిన కథలో. బహుమతులనందకున్న రెండు గేయాలు వినూత్నపంథాలో ఉన్నాయి. పోటీకి వచ్చిన కథలన్నింటినీ నాల్గవ సంకలనంగా ప్రచురించారు శ్రీ వంగూరి చిట్టెంరాజుగారు. ఈ పోటీని సమర్థవంతంగా నిర్వహించారు శ్రీ పెమ్మరాజు వేణుగోపాలరావుగారు. వీరిద్దరూ కూడా మన సంఘసభ్యులే.

ఇప్పటికింతేమరి.
ఇట్లు తమ నేస్తం....... కి.ర.

## విషయసూచిక


1. From the President......... 3
2. నరసింహా..గేయం...దూసి ధర్మారావు 3
3. మామాట.......... 4
4.. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... 5
5. సహచర్యం...బహుమతి కథ..మోహనకృష్ణ.... 6,7
6. 20 Questions....Bharati Kalasapudi..... 9
7. సముద్రంలో కాకి రెట్ట...వేమూరి వేంకటేశ్వర్రావు 10,11
8. పూలు....గేయం...సుప్రభ........ 13
9. బోసుకు జోహార్లు...గేయం...మూడుగుల భాస్కరశర్మ..13
10.. మెఱపులు....వేమూరి వేంకటరామనాధము... 14,15
11. నవరంగమాలిక..గేయం..పులపర్తి రామరాయకవి... 17
12. ,బాధ్యత....బహుమతి కథ..పి.వి. శ్రీనివాసమూర్తి 19-21
13. Matrimonials..... 23
14. తెమీనచూ..నమీతెచూ..కథ..మందపాటి సత్యం 25,26
15. ఓరి భగవంతుడా!..కథ..ఎస్. నారాయణస్వామి.... 27-29
16. ఓం భూః ..గేయం...కె.వి.ఎస్. రామారావు...... 30
17. చతుర్ముఖుడు....గేయం.. వరిగొండ సుబ్బారావు..... 30,31
18. The Empire of......poem... Bulusu Lakshman... 33
19. క్రొత్తపాట.... పాట.....చెళ్ళపిళ్ళ శ్యామల...... 33
21. Answers to 20 Questions..... 33
22. ఇరవైశతాబ్దపు కవులు..వ్యాసం...కల్లూరి శ్యామల....34,35
23. Notes from Pediatric I.C.U... Vasudha Bhavaraju .. 35
24. చింతానాస్తిఖిలా...వ్యాసం..గురజాడ సత్యకుమారి...36,37
25. Application Form..... 38


***************************************************

**Editorial Committee**

We are in the process of reorganizing this committee.

***************************************************


**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.


***************************************************


The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.


***************************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.


***************************************************

**న్యూజెర్సీ కథల పోటీల్లో ఉత్తమంగా ఎంపికై**
**రూ.౧౦౦౦ గెల్చుకున్న కథ**

# సహచర్యం

కళ్ళకింద కదులుతున్న నందనవనంలోకి ఒక్కసారిగా వేడి గాలి ప్రవేశించింది. మెత్తని, నులివెచ్చని కాంతి ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చి, ప్రజ్వరిల్లి, బీటలువారి, చిట్లిపోయి, తునాతునకలైపోయింది. పుష్పాలు, లతలు వడిలి. మాడి, రాలిపోతున్నాయి. కుడి కంటిమీద చుర్రుమనే బాధతో, మండుతున్న కళ్లను నెమ్మదిగా తెరిచాడు రామనాథం. రెప్పకింద మెత్తటి చర్మానికి అతుక్కుపోయి ఆనందంగా రక్తాన్ని పీల్చేస్తున్న దోమని వేళ్ళమధ్య కసిగా నలిపేసి, కళ్ళు నులుముకుని, చుట్టూ చూశాడు. ఇంట్లో కరెంట్ పోయినట్టుంది. అంతా చీకటి. వీధి దీపం ఒకటి మాత్రం కిటికీలోంచి కాస్త కాంతిని పడేస్తోంది. గాలి లేదు. ఒకటే ఉక్క. మడత మంచం కుయ్యోమంటోంది. వీపుకింద మంచం గుడ్డకి గుండ్రంగా అయిన చిల్లులోంచి మాత్రం చల్లగా గాలి తగుల్తోంది.

కాసేపు అలా చీకట్లోకి చూస్తూ వుండిపోయాడు రామనాథం. ముసలాడైనా కళ్ళు తొందరగానే అలవాటు పడుతున్నాయి చీకటికి. రెండు నిమిషాల తర్వాత పక్కకి ఒత్తిగిలి భార్యకోసం చూశాడు. పక్కనే చాపమీద పడుకునుంది వరలక్ష్మి. 'పాపం.. గొడ్డు చాకిరీ చేస్తుంది. పొద్దున్నే కాఫీ టిఫినూ, మధ్యాహ్నానికి వంటా, మళ్ళీ మూడింటికి టీ, వెంటనే సాయంత్రానికి వంటా.. పిచ్చిముండ' అనుకున్నాడు రామనాథం.

వరలక్ష్మి ఒళ్ళు మరచి వెర్రిగా నిద్రపోతోంది, ఉక్కపోస్తున్నా కూడా. మసక వెలుతురులో వరలక్ష్మి మొహాన్ని అలా చూస్తూ వుండిపోయాడు రామనాథం. అరవైయైదేళ్ళొచ్చినా ఆమె ముఖంలో అందం తరిగిపోలేదు. సూదైన ముక్కు. ముక్కు కొనన చిన్నప్పటినుంచీ వున్న ఆ అందమైన ఎరుపు. ఆ ఎరుపుకి దీటుగా మెరిసే పగడపు ముక్కు పుడక. తెల్లటి కేశ సంపద దిండుమీద వేసవి సాయంకాలపు ఆకాశంలాగా పరచుకుని వుంది. అప్పటికంటే, వయసులో వచ్చిన చిన్న ముద్దైన పొట్ట.

పెళ్ళయ్యేనాటికి వరలక్ష్మికి పద్నాలుగేళ్ళు. తనకి ఇరవైరెండేళ్ళు. అప్పటికే ఆలస్యం చేశారనుకున్నారు వరలక్ష్మి బంధువులు. 'ఎంత బావుండేదో అప్పుడు' అనుకున్నాడు రామనాథం తిరిగి వెల్లకిలా పడుకుంటూ. ఇప్పుడు కళ్ళు చీకటికి ఇంకాస్త అలవాటుపడ్డాయి. అయినా వాటి అవసరం పెద్దగా లేకుండా మనసు గతంలోకి పరుగులెట్టింది. 'రకరకాల ఘట్టాలుంటాయి కదా జీవితంలో' బెంగగా అనుకున్నాడు రామనాథం.

కాపరం ప్రారంభించిన కొత్తల్లో రోజుకో వంద సార్లైనా ముచ్చటపడేవాడు భార్య అందం చూసి. ధగధగలాడిపోయేది వరలక్ష్మి. శరీరం పరిపక్వతకి చేరకపోయినా ఆమె ముఖవర్చస్సు అసామాన్యంగా వుండేది. ఆ రోజులు గుర్తుకురాగానే రామనాథం శరీరంలో రక్తప్రసరణ హెచ్చింది. తిరిగి యౌవనవంతుడవుతున్న అనుభూతి కలిగింది. ఆమెతో తొలి శృంగారానుభవం ఆమెకి బాధ కలిగించినా తనకు మాత్రం మధురానుభూతిని మిగిల్చింది. ఆ తర్వాత మామూలే. ఒకరా ఇద్దరా, నలుగుర్ని కన్నది. మగపిల్లలు. పైకొచ్చారు. ఎక్కడెక్కడో ఉద్యోగాల్లో వున్నారు.

వేడి పెరిగి, ఉక్క పెరిగింది. లేచి కూర్చున్నాడు రామనాథం. మొర్రోమందా మంచం ఈసారి. నెమ్మదిగా లేచి వరలక్ష్మికి నిద్రాభంగం కలగకుండా అడుగులో అడుగు వేసుకుంటూ హాల్లోంచి వరండాలోకి నడిచాడు. చల్లని గాలి విసురుగా తాకింది. ప్రాణం లేచొచ్చింది. 'అబ్బా.. ఈ పని ఇందాకే చేసుకుంటే బావుండేది' అనుకున్నాడు. పడక్కుర్చీలో నడుం వాల్చాడు. ఎక్కణ్ణుంచో తియ్యని మట్టి వాసన. ఎక్కడో వర్షం దంచేస్తోంది. కొద్దిగా

– మోహనకృష్ణ

ఒళ్ళు విరుచుకుంటూ 'ఇలాంటప్పుడు వరలక్ష్మి చేసి కాఫీ తాగితే' అనుకున్నాడు.

పెళ్ళైనప్పటినుంచీ తనపట్ల ఎంతో గౌరవంగా వ్యవహరించేది వరలక్ష్మి. కుండ పక్కనే నుంచుని మంచినీళ్ళడిగినా పరుగున వచ్చి ఇచ్చేది. ఆ కాలి అందెల చప్పుడు మనోహరంగా వుండేది. వంటింట్లో కూరలు తరుగుతున్నప్పుడు ముందు గదిలో చదువుకుంటున్న తనకు ఆమె చేతిగాజుల చప్పుడు తాళయుక్తంగా వినబడేది. కాఫీ, టీల ప్రవాహం అయితే అలా సాగుతూనే వుండేది. చిటికేస్తే చాలు కాఫీ ప్రత్యక్షం. ఎంత చురుగ్గా చేసేదో! కుర్చీలో కూర్చుని చదువుకుంటుంటే ఇల్లు ఊడుస్తూ తన కాళ్ళ దగ్గరికి రాగానే ముందు ఒక కాలెత్తి తుడిచి, తరువాత రెండో కాలెత్తి తుడిచేది. చటుక్కున ముందుకి వంగి మెడమీద ముద్దుపెట్టుకునేవాడు. ఆశ్చర్యపోయి, అతని కళ్ళలోకి చూసి సిగ్గుపడి వెళ్ళిపోయేది. అప్పుడు తను కూడా చాలా సరదాగా వుండేవాడు.

రామనాథంకి వాళ్ళ నాన్న పెళ్ళిదుకొచ్చినప్పటినుంచీ చెప్పేవాడు. 'ఆడది ఎంతైనా ఆడది. మగాడు బాగా సంపాదించుకొస్తే మస్తీ చేసుకోవాలని చూస్తుంది. ఆడదానికి మగాడి డబ్బు మీదే మనసు. ఎప్పుడూ పెళ్ళానికి అలుసివ్వకు. ఎక్కడుంచాలో అక్కడుంచు' అని బోధించాడు. అయితే పాపం వరలక్ష్మి చాలా మంచిది. అధికారం చలాయించాల్సిన అవసరం, ఎప్పుడో గాని రాలేదు రామనాథానికి. ఒకసారి మాత్రం తను ఇంటికొచ్చేసరికి తాళం పెట్టి పక్కింటావిడతో కబుర్లాడ్డం చూసి పిచ్చి కోపం వచ్చి నానా తిట్లు తిట్టేశాడు. గజగజ వణికిపోయి భోరుమంది పాపం. కాసేపాగి, శాంతించి బుజ్జగించాడు. 'ఇంటికొస్తే పెళ్ళాం కాఫీ ఇవ్వకపోతే ఒళ్ళు మండదీ లక్ష్మీ నువ్వే చెప్పు' అని మందలించాడు. 'అదికాదండీ, ఆవిడకి జ్వరం. వాళ్ళాయనొచ్చేసరికి వంట లేకపోతే చంపేస్తాడని సాయం చెయ్యమంటేనూ..' అంది మెల్లిగా. 'అందుకని. మీ ఆయనొచ్చేదిలేస్తావా' అన్నాడు చిలిపిగా. 'ఛీ' అని పారిపోయింది.

ఇంకోసారి తనతో చెప్పకుండా సినిమాకెళ్ళొచ్చింది. అప్పుడు మాత్రం కొత్త వరసింహం అవతారమెత్తాడు. చావగొట్టేశాడు. 'ఏ మగ ముండాకొడుకైనా ఏమన్నా చేస్తే వేపెట్లా తలెత్తుకోగలము' అని చెంపలు వాయించేశాడు. ఆ రోజు గుర్తొస్తే ఇప్పుడు కూడా ఆవేశం వస్తుంది రామనాథానికి. పాపం ఎర్రగా కందిపోయాయి ఆరోజు వరలక్ష్మి చెంపలు. రాత్రంతా బయట పెద్ద వర్షం. ఇంట్లో వరలక్ష్మి ఏడుపు. ఆ రాత్రివేళ తనే జాలిపడి వెళ్ళి దగ్గరకు తీసుకుని ముద్దాడాడు. నెమ్మదిగా శృంగారంలోకి దించాడు.

ఈదురుగాలి హఠాత్తుగా పెరిగింది. వర్షం ఒక్కసారిగా దగులుకుంది. జల్లు వరండాలోకి ఛెళ్ళుమని కొట్టింది. రామనాథంకి కాఫీ కోరిక తీవ్రతరమైంది. అతనికి హఠాత్తుగా, మెరుపులా ఓ ఆలోచనొచ్చింది. ముచ్చటపడ్డాడు. ఉత్సాహంగా లేచాడు. నెమ్మదిగా హాల్లోకి వచ్చి సిమెంట్ అల్మారాలో కొవ్వొత్తి కోసం వెతికాడు. దొరికింది. వెలిగించి, ఓసారి పడగ్గదిలోకి తొంగిచూశాడు. నిద్రపోతోంది ఇంకా. 'భలే భలే' అనుకున్నాడు సరదాగా. వంటింట్లోకెళ్ళి కొవ్వొత్తి జాగ్రత్తగా ఓ డబ్బామీద అతికించి పెట్టాడు. బయట ఈదురుగాలి రామనాథం ఉత్సాహానికి వంతపాడుతోంది. స్టవ్ వెలిగించి నీళ్ళు పెట్టాడు. గణగణమని మరిగేవరకు అక్కడే నుంచున్నాడు. కాళ్ళు లాగాయి. కాసేపు అటూ ఇటూ నడిచాడు. బాగా కాగగానే శుభ్రంగా రెండు స్పూన్లు కాఫీపొడి వేశాడు. కక్కుర్తిపడేదని ఎప్పుడూ వరలక్ష్మిని కసిరేవాడు కూడా. డికాక్షన్‌పై కొద్దిగా నీళ్లు చిలకరించి, గిన్నెపై మూతపెట్టి ఇంకోసారి బెడ్‌రూమ్‌లోకి తొంగిచూసి, ఓ పది నిమిషాలు బోనులో పులిలా హాలంతా తిరిగాడు. పదినిమిషాల తర్వాత మరగపొంగే వేడి కాఫీని రెండు కప్పుల్లో నింపాడు. 'ఇంగ్లీషు వాళ్ళలాగా ఈ రోజు బెడ్ కాఫీ' అనుకున్నాడు కొవ్వొత్తి పడగ్గదిలోకి తీసుకెళ్తూ. 'లక్ష్మీ' పిలిచాడు కాస్త ముందుకి వంగి. 'ఏయ్.. మొద్దు నిద్రా.. లే' ఎక్కడో పిడుగుపడి గుండె అదిరింది. 'ఒసేయ్.. లే.. బ్రహ్మాండమైన కాఫీ చేశా. వర్షం చూ...' ఆవిడ మునివేళ్ళని తాకగానే ఉలిక్కిపడ్డాడు. చల్లగా.. మంచుముక్కలా వుంది. ఆగని పొత్తికడుపు భగ్గుమంది. మంట గుండెలోకి వ్యాపించి గొంతు ఎండిపోయింది. 'లక్ష్మీ' వెర్రిగా అన్నాడు. ఓ పెద్ద మెరుపు మెరిసి వరలక్ష్మి ముఖం ఒక్కసారి వెలిగి ఆరిపోయింది.



**H.E.L.P. FOUNDATION**
11 Patterson Court, Holmdel. NJ 07733

**Supporting Orphans**

# HELP US TO HELP HER



LAKSHMI-7 YEAR OLD

## PLEASE VOLUNTEER YOUR CHILDREN & YOUR FRIENDS' CHILDREN FOR THIRD ANNUAL WALK-A-THON

*September 7, 1997*
*Sunday, 9AM - 1 PM*
*In Howell, NJ*

**ORPHANAGE MANAGED BY CHINMAYA MISSION**

---

**SPONSOR A CHILD - It costs 69 cents a day.**
**$21 a month. $250 per year.**

You can donate thru Tri-State Unitedway using Pay-Roll deduction plan.

**Unitedway Donor Choice Code: 025122**

*(Unitedway campaign starts in October 1997)*

You can also mail donations to the address on the top of the page.

---

"HELP made huge difference in many children's lives, but many more desperately need our help. --- I am anxiously waiting to participate in the next Walk-A-Thon"

**---- Arthi Sowrirajan, 8th Grade**

"We all want to do something 'good' with our lives. "What can I do?" many of us say. "I don't have time to help!" many of us think. " I am not rich enough to change a life!", some of us conclude. You have to be neither rich nor need lot of time. You just need some will power to do it. Come and experience the feeling of immense satisfaction by walking to help the orphan kids."

**---- Nishi Kanukollu, 10th Grade**

"I felt good about doing my share to help orphan children grow up in a caring environment."

**---- Arun Gurunathan, 4th Grade**

"We visited the orphanage at Chinmayaranyam. We are very much impressed by the activities and services provided at the orphanage. It is our belief that the funds raised by the HELP Foundation are well spent for the orphan children."

**---- Sathyvathi & Ramachandra Murthy Challa**

**For Walk-A-Thon sign-up packet & further information, please call:**

**Radha Kasinathuni: 201-366-2177 (after 7:00 PM)**
**Ram Mani: 908-563-4597**
**Madhavi Polepalle: 908-264-7422**

***ALL DONATIONS ARE TAX DEDUCTIBLE***

Telugu Jyoti's 20 Questions of the Month

Bharathi Kalasapudi
New Hyde Park, NY.

# Oil

1. What is the official word for oil ?
2. What is oil's most popular nickname and why was it given this nickname ?
3. Name three origins of oil.
4. What is crude oil ?
5. What is crude oil's origin ?
6. Name oils that come from animals.
7. Name oils that come from plants.
8. What two elements are all forms of oil made up of ?
9. In which kind of rock was oil trapped in until humans discovered it ?
10. What region in the world holds two thirds of the worlds known oil supply ?
11. Where does about one fourth of the oil produced in the world come from ?
12. Who was the first person to drill specifically for oil, in what year and when did he strike ?
13. When and where was the first major oil find in America ?
14. How much oil rained down and what is this gusher now called ?
15. Which country found a way to refine oil, what was this new product to be named ?
16. What kind of factory refines oil ?
17. Which sea supplies much of the oil for Western Europe ?
18. Which kind of oil is used to keep parts of many mechanical machines running smoothly ?
19. What is the form of oil that keeps most vehicles running smoothly ?
20. When and where was the biggest oil spill in the history of the U.S and how much oil was spilled

ANSWERS ON P 33

---

**MEL'S AUTO REPAIR**
**(NORIN GAS STATION)**
*Affordable Prices, Quality Work & Guaranteed*
157 English Town Road, Old Bridge, NJ
**723-0095**
ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL**
FOR LIMITED TIME
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl. $29.95
6 & 8 Cyl. Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0197

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY

# సముద్రంలో కాకి రెట్ట

## వేమూరి వేంకటేశ్వరరావు

తూరుపు తెల్లవారుతోంది. కాకుల గోలకి మెలుకువ వచ్చేసింది. కళ్లు నులుపుకుంటూ దుప్పటి తొలగించి బయటకి చూసేసరికి కాకుల గుంపులు కొద్దికొద్దిగా తెల్లబారుతూన్న ఆకాశాన్ని నల్లటి చింకి దుప్పటిలా కప్పేసేయి.

మా ఊళ్లో సాయంకాలం డాబా మీద పడుక్కుంటే చాలు, కాకులు వందలకొద్దీ కనిపించేవి. మా ఇంటి పక్క నేరేడు చెట్టు మీది కాకులు సంధ్య వేళప్పుడు 'కావ్ కావ్' అంటూ చేసే గోలకి చెవులు గింగుర్లు ఎత్తి పోయేవి. అలాంటిది, ఈ అమెరికాలో కాకులు కరువై పోయాయి. నూటికో కోటికో, ఒకటో అరో, అప్పుడప్పుడు కనిపిస్తూ ఉంటాయి.

ఒక్క నూజీలండ్ తప్ప కాకులు లేని దేశం లేదుట. కొన్ని దేశాలలో ఎక్కువ, కొన్ని దేశాలలో తక్కువ. పల్లెపట్టులలో ఎక్కువ. పట్టణాలలో తక్కువ.

పొలాలలో పంట పిట్టల పాలు కాకుండా ఉండడానికి గడ్డితో చేసిన మనిషి బొమ్మలని పెడతారు. ఈ గడ్డి బొమ్మలంటే పిచికలు భయపడతాయేమో కాని భయం లేకుండా వాటి మీదనే వాలే గడుగ్గాయి కాకుల్ని చూసేను, నేను. కాకులకి మనుష్యులంటే బొత్తిగా భయం లేదు.

కాకులు తెలివిగల పక్షులని చెప్పడానికి బోలెడు దాఖలాలు చూపించ వచ్చు. ఎత్తుగా ఎగురుతూ, ఏరుకొచ్చిన పిక్కని ఒకదానిని కిందనున్న సిమెంటు చపటా మీద పడేసింది ఒక సారి, ఒక కాకి. 'అయ్యో పాపం కాకి ముక్కులోంచి పిక్క జారిపోయిందే' అని నేను జాలి పడే లోగా కింద పడ్డ దెబ్బకి ఆ పిక్క పగిలి లోపల ఉన్న గింజ బయటికి వచ్చింది. దాన్ని కాస్తా కిందకి దిగొచ్చి కాకి కబళించింది. అప్పుడు తెలిసింది – ఆ కాకి ఆ పిక్కని కావాలని అలా ఆ చపటా మీద పడేసిందని.

మరొక కథ. ఈ కథలోని పక్షి కాకి అనే నమ్మకంతోటే చెబుతున్నాను. సన్నటి మూతి ఉన్న కూజాలో అట్టడుగున ఉన్న నీళ్లని తాగడానికి ఒక కాకి గులక రాళ్లని పట్టుకొచ్చి కూజాని నింపుతుంది. అలా నీళ్లు అందుబాటులోకి రాగానే ఆ నీళ్లు తాగి కాకి దాహం తీర్చుకుంటుంది.

కాకి తెలివైన ఘటం అని నిరూపించడానికి, టూకీగా, అందరికీ పరచయం ఉన్న మరొక ఉదంతం. ఒక చెట్టు మీద కాకి. ఆ చెట్టు కింద పుట్టలో ఒక పాము. కాకి గుడ్లు పెట్టినప్పుడల్లా పాము చెట్టెక్కి గుడ్లని తినేస్తూ ఉండేది. అందుకని స్నానం చేస్తూ ఉన్న రాణీ గారి నగ ఒకటి మన కరటం దొంగిలించుకు వచ్చి పుట్టలో పడేస్తుంది. ఒజభటులు వచ్చి పుట్టని తవ్వి, పాముని చంపి, నేవళాన్ని తీసుకు పోతారు. కాకికి పాము బెడద తప్పుతుంది. పెద్ద చాంతాడంత సంస్కృత సమాసాలని గుప్పిస్తూ చిన్నయసూరి ఈ కథని మిత్రభేదములో చెబుతారు.

ఈ కథని బట్టి కాకులు తెలివైనవే కాకుండా దొంగ బుద్ధులు ఉన్నవని కూడ తేటతెల్లమవుతోంది. (దొంగ బుద్ధులూ, తెలివితేటలూ ఒకే చోట ఉంటాయా అన్న అనుమానం కూడ ద్యోతకమవుతోంది కదూ!) ఈ కథలో చాల మంది గమనించవలసిన మరొక విషయం ఉంది. కాకులకి మిలమిల మెరిసే వస్తువులంటే ఇష్టం. మా ఇంట్లో వెండి ఉగ్గు గిన్నెలు, నేతి గిన్నెలు ఎన్ని సార్లో కాకులు ఎత్తుకు పోవడం నేను ఎరుగుదును. కనుక నీతిచంద్రికలోని కాకి కథ పూర్తిగా కాకమ్మ కథ కాకపోవచ్చు.

ఇటువంటి తెలివైన కాకులని లోకువ కట్టేసి 'లోకులు కాకులు' అని లోకులు కాకులకి ఎందుకు అప్రతిష్ట తెస్తారో నాకు అర్థం కాదు. లోకులలో వీసమెత్తు సంఘీభావం నేనెప్పుడూ చూడలేదు కానీ కాకులలో సంఘీభావం చాల ఎక్కువ. ఒక కాకికి దెబ్బ తగిలి కింద పడిపోతే ఆ కాకిని ఏకాకిగా ఒదిలేయకుండా పది కాకులు కింద పడ్డ కాకి చుట్టూ మూగుతాయి. దెబ్బ తిన్న కాకి తేరుకునే వరకూ వేచి ఉంటాయి. ఒకవేళ కాకి కాని చచ్చిపోతే మిగతా కాకులు చాల సేపు అలా కాపలా కాస్తూనే ఉంటాయి. మసి పూసుకుని రెక్కలు కట్టుకున్నా సరే మానవుని మేథ – తులానికి తులం – కాకి తెలివితో తూగలేదని కొందరు అంటున్నారు.

కోకిలకి గుడ్లు పొదగడం చేత కాదనిన్నీ, అందుకని అది కాకి గూట్లో గుడ్లు పెడుతుందనిన్నీ, పిల్లలు పొదగబడ్డ తర్వాత కూడా కాకీ, కోకిలా చూడ్డానికి ఒకేలా ఉన్నా కాకి కాకే, కోకిల కోకిలే కాబట్టి తన తప్పు తెలుసుకుని కోకిల పిల్లలని కాకి తరిమేస్తుందనీ ఒక కథ మన దేశంలో చలామణీ అవుతోంది. ఇలా బేవారుసుగా మరొకరిచేత పనులు చేయించుకోవడాన్నే సంస్కృతంలో 'కాక పిక న్యాయం' అంటారు. కాని కాకి ఇంత తెలివితక్కువ దద్దమ్మంటే నేను నమ్మను.

'కాకి కాకే, కోకిల కోకిలే' అంటూ కాకిని చిన్నబుచ్చడానికి సంస్కృతంలో ఒక శ్లోకం ఉంది: ''కాకః కృష్ణః పికః కృష్ణః, కోభేద పిక కాకయో? వసంతకాలే సంప్రాప్తే, కాకః కాకః పికః పికః.'' దీని అర్థం ఏమిటంటే 'కాకీ నలుపే, కోకిలా నలుపే. రెండింటికి ఏమిటి తేడా? వసంత కాలం వస్తే కాకి కాకే, కోకిల కోకిలే.'

నల్లగా, అందవిహీనంగా ఉన్న మగవాడికి అందమైన (అంటే, నలుపు తక్కువైన) ఆడదానిని కట్టబెడితే 'కాక ఫ్రోటిబింబ న్యాయం' అని సంస్కృతంలోనూ 'కాకి ముక్కుకి దొండపండు' అని తెలుగులోనూ అంటారు.

కాకతాళీయ న్యాయంలో కాకి పాత్ర కేవలం కాకతాళీయం! కాకదంత పరీక్ష అంటే కంచి గరుడ సేవే.

కాకులు పంటలని తినేసి ప్రజలకి నష్టం తీసుకొస్తాయనీ, అందుకని కాకులు చెడ్డవనీ ఒక వదంతి ఉంది. తిండి గింజలని కాజేయడంలో కాకులు దిట్టలే, కానీ పంటలకి నష్టం చేసే రకరకాల క్రిమి కీటకాదులని కూడ కాకులు తినేసి పంటలని కాపాడుతున్నాయని కొంతమంది కోవిదులు కాకులని సమర్థిస్తూ వాదిస్తున్నారు.

తెల్లనివన్నీ పాలేలా కావో అలాగే నల్లని పక్షులన్నీ కాకులూ కావు; కాకి జాతికి చెందిన పక్షులన్నీ నల్లగానూ ఉండవు. మేగ్‌పీ, రూక్, జే, రేవెన్, మొదలైన పక్షులన్నీ కాకి జాతే కాని ఇవన్నీ నల్లగా ఉండవు.

ఎడ్గర్ అలెన్ పో అనే అమెరికన్ కవి 'రేవెన్' అన్న మకుటంతో ఇంగ్లీషులో చిరస్మరణీయమైన పద్యాన్ని రాసేడు. ఈ రేవెన్‌కి బ్రిటిష్ చరిత్రలో ఒక విశిష్టమైన స్థానం ఉంది. లండన్ నగరపు తూర్పు శివారులలో, థేమ్సు నది ఉత్తరపు గట్టున 'టవర్ అఫ్ లండన్' అనే కట్టడం ఒకటి ఉంది.

ఇండులో ఒక కోట, ఒక జైలు, ఒక రాజ గృహంతో పాటు నాలుగు రేవెన్‌లు ఎప్పుడూ ఉంటాయి. ఇవి ఎప్పుడైతే ఎగిరి బయటకి పోతాయో అప్పుడు బ్రిటిష్ రాజవంశం నాశనమైపోతుందనే మూఢ నమ్మకం బ్రిటిష్ వాళ్లకి ఉంది. అందుకని ఆ పక్షులు ఎగరడానికి వీలు లేకుండా వాటి రెక్కలు కత్తిరించేస్తారు. ఇప్పటికీ ఈ పక్షులని చూడవచ్చు. ఈ రేవెన్‌ని 'మాల కాకులు' అని కానీ 'బొంత కాకులు' అని కానీ అంటారు. వీటిని మాల కాకులంటే హరిజనులకి, దళిత వర్గాలకి కోపం వస్తుందేమో నాకు తెలియదు. వీటిని ఏ పేరు పెట్టి పిలిచినా ఇవి నల్లగా ఉన్న మామూలు కాకులు మాత్రం కావు; ఇవి కాకులలోనే మరొక ఉప జాతి. మామూలు కాకుల కాటే కొంచెం చామంచాయగా ఉంటుంది; ఈ బొంత కాకుల శరీరం అంతా నల్లటి నలుపు. ఇవి ఎంతటి నలుపంటే నల్లగా నిగనిగ లాడే నలుపు జుత్తుని ఇంగ్లీషులో 'రేవెన్ హెయిర్' అంటారు.

మన దేశంలో ఎక్కడ చూసినా కాకులు కొల్లలుగా కనిపిస్తాయి. హంసలు టుపాకేసి వెతికినా కనిపించవు. వెతకడానికి టుపాకి వేస్తే కాకులూ కనిపించక పోవచ్చు, అది వేరే సంగతి. కాని తమాషా ఏమిటంటే మన కవుల కండ్లకి ఎక్కడ చూసినా హంసలే కనిపిస్తాయి; వాళ్లకి కాకి, మచ్చుకి ఒక్కటి, కనిపించదు. కాకిని వర్ణించిన కవిని ఒక్కడిని చూపించండి! కాకులన్నీ కవితకి అనర్హమేనా? లేకపోతే లేని హంసలని తెగ వర్ణించి, ఉన్న కాకులని విస్మరించిన కవుల పరిశీలనా శక్తిని విమర్శించాలా? లేక మన దేశంలో తరతరాలుగా తెలుపు తొక్క మీద ఉన్న మమకారానికి నలుపు వారి మీద ఉన్న నీచ భావానికి ఇది మరొక నిదర్శనమా? కాకపోతే ఏమిటి చెప్పండి? 'గంగలో మునిగినంత మాత్రాన కాకి హంస అవుతుందా?' అని ప్రజలు కాకులని వేళాకోళం చేస్తారా?

రామాయణంలో ఒక్క చోటే కాకి ప్రస్తావన వచ్చింది. సీతారాములు కాకులు దూరని కారడవులలో వనవాసం చేస్తూన్న రోజులలో కాకాసురుడు కాకి రూపంలో వచ్చి సీతాదేవి వక్షస్థలం గాయ పరచగా, ఆ దృశ్యం చూసిన శ్రీ రాముడు కోపంతో దగ్గర ఉన్న దర్భపుల్లని మంత్రించి విసరగా, అదే బ్రహ్మాస్త్రమై కాకాసురుడిని వెంట తరిమి మూడు లోకాలు పరిగెత్తించి మూడు చెరువుల నీళ్లు తాగిస్తుంది. ఆఖరికి వాడు రాముడినే శరణు వేడుకుంటాడు. రామబాణానికి తిరుగు లేదనిన్నీ, ప్రాణం రక్షించుకోవాలంటే ఏదో ఒక అవయవాన్ని బాణానికి బలి ఇవ్వాలని రాముడు చెబితే కాకాసురుడు ఒక కన్ను సమర్పించుకుంటాడు. ఆ కారణం వల్లనే కాకికి ఒక కన్ను లొట్టపోయిందని ఒక కథ ఉంది.

కాకులకి నిజంగా మెల్లకన్ను ఉందో లేదో తీర్పు చెప్పలేను. ఒక వేళ మెల్లకన్ను ఉన్నా దానికి రాముల వారి శాపం ఎంతవరకు కారణమో ఇదమిద్ధంగా చెప్పలేను. కానీ, జానపద కథా సాహిత్యంలో కాకి మెల్లకన్నుకి కారణం మరొకటి కనిపిస్తుంది: "చీమ, నల్లి నేస్తం పట్టేయిట. నల్లి కర్రలకి వెళ్లిందిట. వంట వండుతూ చీమ పులుసులో పడిపోయిందిట. జరిగిన విషయం తెలిసి నల్లికి దుఃఖం వచ్చిందిట. దుఃఖం పడుతూన్న నల్లిని చూసి జాలి పడి కాకి అడిగిందిట, 'నల్లి బావా! ఎందుకు ఏడుస్తున్నావూ?' అని. దానికి జవాబుగా, 'ఏం చెప్పమంటావు కాకి బావా! నేనూ చీమా నేస్తం పట్టేం. చీమ పులుసులో పడి చచ్చిపోయింది. నాకు దుఃఖం వచ్చింది. నీ కన్ను లొట్టపోగాక!' అని శపించిందిట....." కథ ఇంకా చాలా ఉందనుకోండి.

కాకులకి తెలుగు సాహిత్యంలో సుస్థిరమైన స్థానమే ఉంది. మిత్రలాభంలో లఘుపతనకము అనే వాయసం కంటె తెలివైన కాకి మరొకటి ఉండి. దీనికి ప్రత్యేకం పేరు లేకపోవడం అన్యాయమే కానీ, 'కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు,' అన్న చిన్న నీతి వాక్యం దగ్గర నుండి, 'పోగాలము దాపురించిన వారు దీపనిర్వాణ గంధము. నరుండరివి, మిత్రవాక్యమును మూర్కొనరు, కనరు, వినరు,' 'ప్రత్యక్షమందు ఇచ్చకములాడి పరోక్షమందు కార్యహాని చేయు సంగాతకాడు పయోముఖ విషకుంభము వంటి వాడు,' వంటి బరియమైన సంభాషణలు ఈ కాకి నోటి ద్వారానే మనకి వినవస్తాయి.

ఎవరి పిల్లలు వారికి అందంగా కనిపిస్తారని చెప్పడానికి మన ప్రజా వాఙ్మయంలో 'కాకి పిల్ల కాకికి ముద్దు' అనే సామెత వాడతారు. 'కాకి పిల్లకేం తెలుసు ఉండేలు దెబ్బ' అన్న సామెత వినగానే పెద్దకాకికి ఉండేలు దెబ్బ సంగతి తెలుసనే అనిపిస్తుంది. అంటే ఒకసారి నేర్చుకున్న పాఠాన్ని కాకి మరచిపోదన్న మాట. దీనిని బట్టి కాకి ఉత్త తెలివైనదే కాకుండా జ్ఞాపకశక్తి కూడా ఉన్న పక్షి అని తెలుతోంది. ఇలాగే విశ్లేషించి చూస్తే 'కాకి చేత కబురంపడం,' 'ముక్కలు ముక్కలుగా కోసి కాకులకూ గద్దలకూ వెయ్యడం,' మొదలైన నుడికారాలు వెనక ఉన్న సూక్ష్మాలని వెలికి తీయవచ్చు.

"కాకి కాకి కడవల కాకి, కాకిని తీసికెళ్లి గంగలో ముంచి, గంగా నాకు గంధం ఇచ్చి..." అనే బాల సాహిత్యంలో ఉన్న పాటలోని అర్థం ఏమిటో?

"కాకినాడలో కాకులున్నాయి. చిందిల కడ చిందిల కడ కలుసుకున్నాయి" అని మా ఊళ్లో బండి తోలే ఎర్రయ్య కూతురు నాగమ్మలు పాడుకుంటూ ఉంటే నా చిన్నప్పుడు విన్నాను.

కాకి గుమ్మంలో వాలి అదే పనిగా అరిస్తే చుట్టాలు వస్తారని కొంత మందికి నమ్మకం. ఎవరు రాబోతున్నారో తెలుసుకోవాలంటే, ఉదాహరణకి, "కాకి మా చిన్నన్నయ్య వస్తున్నాడని గెంతు" అని మనం అడిగినప్పుడు కాకి గెంతితే చిన్నన్నయ్య రావలసిందే! మనకి చిన్నన్నయ్య రావాలని ఉండి, కాకి గెంతకపోతే, ఒకసారి 'హాత్ కాకి' అంటే అదే గెంతుతుంది.

కాకెంగిలి చెయ్యడం అంటే చొక్కా కింద పెట్టి కొరికి ఇవ్వడం. ఆధునిక విజ్ఞాన శాస్త్రపు దృక్పథంలో చొంగెంగిలి చెయ్యడం కంటె కాకెంగిలి చెయ్యడమే మంచిది.

సిగరెట్టు పెట్టెలలో ఉండే పల్చటి ముచ్చిరేకుని చిన్నప్పుడు కాకిబంగారం అనేవాడిని. దీనినే ఇంగ్లీషులో 'టిన్‌సెల్' అంటారు.

కాకిబొంత, కాకి మోసు, కాకిబొచ్చె చేపల పేర్లు. కాకిదొండ ఒక పాదు. కాకిమేడి ఒక రకం చెట్టు. కాకులకీ వీటికీ, నాకు తెలిసినంతవరకు, ఏమీ సంబంధం లేదు.

కాకులకి సహజమైన శత్రువులు లేరు. మందులాళ్లు కాకులకి మందు పెట్టి చంపేసి, అప్పుడు ఆ కాకిని తింటారు అని చిన్నప్పుడు అనుకునే వాళ్లం. చైనా వాళ్లు, కొరియా వాళ్లు ప్రతి జీవినీ చంపుకు తినేస్తారు కనుక వాళ్లు కాకులని తిన్నా తిన గల సమర్థులే.

'చావు' అంటే గుర్తుకొచ్చింది. 'కాకి చావు' అన్న మాట ఎప్పుడైనా విన్నారా? 'కాకి చావు' అంటే ఆకస్మిక మరణం, లేదా హఠాన్మరణం. కాకిసొమ్మ అంటే మూర్ఛ రోగం. 'కాకి గాలి' తగిలితే చావు త్వరగా వస్తుందని నా చిన్నతనంలో మా చిన్నక్క ఒకసారి చెప్పగా విన్నాను. కాకి రెక్కలు ఆడించినప్పుడు ఆ గాలి తగిలే అంత దగ్గరగా కాకి వస్తే అది పెట్టి వేస్తుందనో, పొడుస్తుందనో భయపడి పారిపోయేవాడిని. అందువల్లే నాకు ఎప్పుడూ కాకి గాలి తగలినట్లు లేదు. తగిలుంటే ఈ సోది రాసే అవకాశమే వచ్చి ఉండేది కాదేమో.



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations



# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# పూలు

పూలమ్మా పూలు
చూడమ్మా చూడు
పుడమంతా నేడు
పూవులతో నిండి
నవ్వులతో పండి
నాట్యములే చేయు.
పూలమ్మా పూలు
చూడమ్మా చూడు

నేలంటి యుండి
నవ్వేను కొన్ని
శాఖలపై నిలిచి
పిలిచేను కొన్ని
కులికేనుఅన్ని

ఎఱ్ఱనివి కొన్ని
తెల్లనివి కొన్ని
పచ్చనివి కొన్ని
వన్నెలవి అన్ని

ఒంటరిగా కొన్ని
తుంటరివై నేడు
పయ్యెదలే జార్చి
తుమ్మెదనే రేపె

జంటలుగా కొన్ని
డ్యూయెట్లే పాడి
నాఎదలో నేడు
మంటలనే రేపె

గుత్తులుగా కొన్ని
మెత్తనివి అన్ని
ఒత్తుగను ఉండి
హత్తుకొని పోయి
చిత్తమునే దోచె

పూలమ్మా పూలు
చూడమ్మా చూడు

మొగ్గలుగా కొన్ని
నిగ్గులనే చూపి
బుగ్గల మీదేవో
సిగ్గులనే పూచె
విచ్చినవి కొన్ని
పచ్చికలో యుండి
మచ్చికను చేసి
పిచ్చుకతో ఆడె

పూలమ్మా పూలు
చూడమ్మా చూడు
హుందాతో అన్ని
వెలిగేను నేడు

చేమంతులేమో
సొగసులను చూపు
పూబంతులేమో
పొందికలనుండు
గులాబులన్నీ
గుమగుమలు జిమ్మ
విరజాజులన్నీ
విరబూసి నవ్వు

మందారలేమో
మకరందమిచ్చు
కెందామరేమో
కనువిందు చేయు
గన్నేరు తాను
గరువముతొ నిలుచు
చెంగల్వ లేమో
చెలువమును చూపు

మల్లియలలోన
మాలతులలోన
సన్నజాజి లోన
సంపెంగలలోన
పూగంధమంతా
ఆలింగనమ్మై
నను చుట్టి వేసె
పులకెత్తి పోవ

పూలమ్మా పూలు
చూడమ్మా చూడు
భూమాత పొంగి
అందాల నిండి
గంధాల జిమ్మి
డెందాల రేపి
వేడుకలే ఎన్నొ
చూపెనులే నేడు

క్రోకస్‌లు చూపు
ఫోకస్‌ను చూడు
లైలాక్స్ కూడ
వోడిలక్స్ చూపి
రీలాక్స్ చేయు
టూలిప్స్ చూపు
ఆ లిప్స్ షోకు

యాపిల్స్ పూలు
మేపుల్స్ వలెనె
ఏ పిల్స్ లేక
నా పల్స్ రేపు

ఆ పైన్స్ చూడ
నీడిల్స్ కూడి
ఆ కోన్స్ తోడ
రోమాన్స్ చూపు

ఆ వుడ్స్ లోన
డెడ్ వుడ్స్ కూడ
పూయించు పూలు
లైకెన్లు గాను

ఆ పోల్స్ చుట్టూ
ప్యాషన్ ల తీగ
ఫాషన్‌ను చూపి
వాసనల జిమ్మ

పూలమ్మా పూలు
వేలమ్మా వేలు
వన్నెలతో నుండి
భూమంతా నిండి
మోమంతా విరిసి
ప్రేమెంతో కురియు
రెమ్మలనే రాల్చి
దీవనలే యిచ్చు

పూలమ్మా పూలు
చూడమ్మా చూడు
పుడమంతా నేడు
గరిమెంతో చూపు

ప్రిటెన్స్ లేదు
నాన్సెన్స్ లేదు
మాన్షన్‌లు లేవు
టెన్షన్‌లు రావు
బ్యాలెన్స్ చేస్తు
వో డాన్స్ చేయు
ఎస్సెన్స్ తోటి
గార్లండ్ వోలె
యీ భూమి పైన
సాగించు లైఫ్
లేకుండ స్ట్రైఫ్

పూలమ్మా పూలు
వేలమ్మా వేలు
వన్నెలతో నుండి
భూమంతా నిండి
నవ్వులతో పండి
నాట్యములే చేయు
పూలమ్మా పూలు
చూడమ్మా చూడు

––సుప్రభ
**Morristown, NJ**

# బోసుకు జోహార్లు

దాస్యవృత్తిని చేయలేక
దమన నీతికి తాళలేక
కొదమ సింహం ఎదురు తిరిగెను
బెదరగొట్టెను నిదురలేపెను

హిందుఫౌజును చేతబట్టెను
తుపాకీలను ఎక్కు పెట్టెను
తెల్లవారికి గుండెలదిరెను
సమరమంతో ముదిరిపోయెను

త్యాగశీలుర ధైర్యమయ్యెను
సాగిముందుకు పరుగులెత్తెను
విదేశాలను కూడగట్టెను
శత్రు మూకను వెన్నుతట్టెను

క్షాత్ర ధర్మం వ్యాప్తి చెందెను
కోట్ల భారత వీరులంతా
గొంతులెత్తిరి వంతపాడిరి!
"జై హిందంటూ" చేరిపోయిరి.

యువతలో నవ తేజమొప్పెను
భవితకై మార్గాలు వేసెను
వారి స్ఫూర్తిని వారి కీర్తిని
వారిధైర్యం వారి శౌర్యం

భారతీయు శ్వాస లోపల
చేరి 'బోసు' ను కోరవలెనోయ్
భక్తితో మన దేశ యువకులు
రక్త తర్పణ చేయవలెనోయ్!

వివాదాలకు మధ్యలో పలు
నినాదాలకు ఊపిరిచ్చిన
మహా యోధుడు దేశభక్తుడు
చంద్రబోసుకు శత జయంతిని
జరుపుందోయే భరత జాతి!
ధీరునకు జోహార్లు మావి!
"వాగ్విహారాలు మావి".

– మాడుగుల భాస్కరశర్మ
Hanmakonda, AP

# మెఱపులు : "రాయడం"

–వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఇది ఏ అమృతాంజనమో "రాయడం" వంటి అర్థంలో కాదు ఈ వ్యాస శీర్షికగా ఉపయోగించింది. "వ్రాయడం" ( వ్రాయుట) అన్న పదానికి నేటి రచనలలో బహుళ ప్రాచుర్యం ఉన్న రూపాంతరం ఇది. శబ్దస్వరూపాన్ని సమర్థిస్తూ – "అవినీతి" కాదు, "అవనీతి"; "ప్రాముఖ్యత" కాదు "ప్రాముఖ్యం" అంటూ ప్రశస్తమయిన పుస్తకం వ్రాసిన ఆచార్యుడు శ్రీ రవ్వా శ్రీహరి కూడ "రాయడం" మొదలు పెట్టారు. క్రిందటి చంద్రావతీ సారస్వత సదస్సులో సమర్పించబడిన వ్యాసాలలో–తెలుగు ఆచార్యులు వ్రాసినవి–"రాయడం" తప్ప "వ్రాయడం" లేనేలేదు. ఈ మధ్య శ్రీ వి.లక్ష్మణరెడ్డి ఒక చిన్న పుస్తకం ప్రచురించారు "చక్కని తెలుగు రాయడ మెలా" అని.

నాకు చాల రోజులుగా ఈ ప్రశ్న వేధిస్తోంది, సారస్వత ప్రక్రియలలో ప్రగతి సవ్యము, తప్పని సరి అని నేను నమ్మినా, "వ్రాయ" టానికి బదులు "రాయడం" ఎందుకా అని. నా ప్రశ్న కేవలం అజ్ఞానజనితమేమోనని ఇక్కడక్కడ కొన్ని పుస్తకాలలో పేజీలు తిరగవేయటం మొదలుపెట్టాను. వ్యావహారిక భాషా పితామహుడు శ్రీ గిడుగు వేంకట రామమూర్తి "వ్యావహారిక భాష.....వ్రాయడము నేర్చుకోనక్కరలేకుండానే వస్తుంది.... అని కొందరు అంటున్నారు...." అంటూ వ్రాశారు. ఇందులోని భావానికి తిరిగి వద్దాము. పొరపాటునో, అలవాటు చొప్పునో "వ్రాయటం" అన్న పదం ఆయన ఉపయోగించారేమో అనుకుంటే, ఆ పారగ్రాఫులోనే చివరకు మఱల "ఏ భాష అయినా కూర్చి వ్రాయడము శిల్పమువంటిది," అని వ్రాశారు. ఇందలి భావానికి కూడ మఱల వద్దాం.

అంత వెనుకటి దశాబ్దం రచన యిది, క్రమంగా "వ్రాయటం" గంగలో కలిసిందేమో అనుకొనే అనుమానం వచ్చి,

కొన్ని యీ మధ్యకాలం పుస్తకాలు తిరగవేశాను. ఆరుద్ర గారి "సమగ్ర ఆంధ్ర సాహిత్యం" లో ఆయన అన్నారు "నాకు ఉత్తరాలు వ్రాస్తున్న శ్రేయోభిలాషులందరికి నా వందనాలు" అని. దానికి తొలి పలుకు వ్రాసిన శ్రీ పి.వి. రాజమన్నారు – పేరుపడ్డ రచయిత– ".... రసవంతంగా ఆకర్షణీయంగా వ్రాసిన చరిత్ర యిది" అన్నారు; అలాగే శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం తన పీఠికలో ఏదో సందర్భంలో "అన్నమయ్య ఎన్నడో వ్రాశాడు" అన్నారు. ఇవన్నీ 1965 నాటివి.

ఆపైన కలిగిన ప్రగతి కారణంగా వ్రాయటం పూర్తిగా రాయడమైపోయిందేమోనని, తిరిగి కొన్ని తెలుగు పేజీలు త్రిప్పటం మొదలుపెట్టాను యాదృచ్ఛికంగా. శ్రీ ఖరిడేల్ వేంకటరావు వ్రాసిన "భీష్మగీత" లోని "మనవి" లో ".....నాకు తోచిన రీతిని వ్రాయాలనే భావం బలపడింది." అని వ్రాశారు. ఇది 1991 లో. దాని పీఠికలో "రంగవల్లి" అన్న పేరున – డాక్టరు పప్పు వేణుగోపాల రావు – " అదృష్టమే ఈ పొత్తానికి తొలి పలుకు వ్రాసే భాగ్యాన్నిచ్చింది" అని వ్రాశారు.

1995 సెప్టెంబరు సంచికలో "తెలుగు జ్యోతి" కి ఆచార్య ముదిగొండ శివప్రసాదు పంపిన "హైదరాబాదు లేఖ" లో "వివరాలు మళ్ళీ వ్రాస్తాను" అన్నారు. అదే పత్రికలో 1997 ఏప్రిల్ సంచికలో శ్రీ దూసి ధర్మారావు (శ్రీకాకుళం నుండి) "నిర్మర్ద నాట్యము" చిత్రిస్తూ, "హరివంశం లోని కాళియ మర్దనం గొప్ప కవితావేశంతో వ్రాయబడిన సన్నివేశం," అన్నారు.

వీరిలో ప్రతి ఒక్కరు ప్రామాణ్యం ప్రసాదించేవారని నా ఉద్దేశ్యం కాదు. కాని గిడుగు పిడుగు నుండి నాదాకా ఇంకా కొందఱు "వ్రాయటం" లేక "వ్రాయడం" అన్న ప్రయోగం చేస్తున్నారు, "రాయడం" అని కాక, అని సంతుష్టితో నివేదించటమే నా ఉద్దేశ్యం.

ఈ శీర్షిక నిజానికి సినెక్ డకీ అన్న ఇంగ్లీషు అలంకారమొక దానికి (సినెక్‌డకీ) ఉదాహరణం. "part put for the whole" అని దీని తాత్పర్యం. అనగా "రాయడం" అన్న ఒక్క మాటను గూర్చి ప్రారంభించినా, ఈ విమర్శన యొక్క ఆంతర్యం అంతకుమించి విశాలమయింది. క్రమంగా శబ్దంయొక్క స్వరూపం మారుతున్న సందర్భాన్ని గుఱించినదీవ్యాసం. ప్రాత, బ్రదుకు, మ్రొక్కు, క్రొత్త మొదలయిన శబ్దాలు కూడ ఈ తెగలోకే వస్తాయి.

ఈ " రేఫ" ఎందుకు జార్చివేస్తున్నారంటే: చాలమంది మాట్లాడేప్పుడు అది వాడబడటం లేదు అన్న వాదంపైన. "వ్రాయు" శబ్దం ఇంకా కొంచెం దిగజారి "రాయు" అవుతోంది. ఎందతో ప్రజ "రాయటం" "రాయడం" అంటున్నారు గాని "వ్రాయటం" "వ్రాయడం" అనటంలేదుగదా, మాట్లాడేప్పుడు.

ఇపుడు రెండు అంశాలు తేలుతాయి. మాటాడేట్లు వ్రాయాలి అన్నది మొదటిది; ఎవరు ఎలా వ్రాసినా అది తాము మాట్లాడే తీరు అని వారు వాదిస్తే దానికి ఎదురువాదం చేయటం కష్టం–ఇది రెండవది "కాని ఎక్కువమంది చేయటంలేదు గదా" అన్న సమర్థన చేయవచ్చు. దీనికి తిరిగి ప్రతి: అలా వ్రాయనీయండి, క్రమంగా అదే చెలామణిగల మాట అవుతుంది. అంతేకాక, మాట్లాడేట్లు వ్రాయటం వఱకు ఒప్పుకుంటే, ఎవరు మాట్లాడేట్లు వారు వ్రాస్తే ఎలా తప్పుపట్టగలం?

ఈ శంక వచ్చి, " శిష్ట వ్యావహారికం" అన్న శబ్దం, భావం కల్పించారు. అంటే, గ్రాంధికం చాలవఱకు త్రోసిపుచ్చినా, తిరిగి రచనలకు, వాక్యం కూర్చే ప్రక్రియలోను, కొంత శిక్షణ అవసరం, కొన్ని నిబంధనలు అవసరం అని. ఇవే శిష్ట వ్యావహారికం అన్న పదానికి భావం. ఇది సహజంగా వ్రాయగల్గిన వారికి శిక్షణ అవసరం కాకపోవచ్చు, మిగతవారికి అది కావాలి అన్నమాట.

ఒక నిముసంసేపు ఈ క్రింది విషయం అవగాహనం చేసికొందాం. వ్యావహారిక భాష అన్న రచనావైఖరిలో వాస్తవానికి జరుగుతున్నదేమంటే, క్రియాపదం పూర్తిగా పరిణామం చెందుతోంది. "చేసెను" "చేశాడు" అవుతోంది; "చేయుచున్నాడు" "చేస్తున్నాడు" అవుతోంది.... ఇలాగే...కొన్ని విభక్తుల ఉపయోగం తగ్గుతోంది. "రాముని యొక్క బాణము" బదులు "రాముడి బాణం" వంటి మార్పులు వస్తున్నాయి. "ఇద్దరూను" "నీవు (లేక నువ్వు) కూడా" వంటి వ్యావహారిక ప్రయోగాలు వస్తున్నాయి.

కాని శబ్దస్వరూపం ఇంకా ఎక్కువగా మార్పు చెందలేదు – అలాగే "పాత" "కొత్త" వంటి శబ్దాలలో తప్ప.

ఈ "రాయడం" వంటి తావులలో తప్ప; "చక్కని తెలుగు" అన్న చిన్ని పుస్తకంలో ఎన్నో తప్పొప్పుల పట్టికలున్నాయి. ఉదాహరణకు, "కొండ సికరం" తప్పు, "కొండ శిఖరం" ఒప్పు అని. అయితే "ఈనాడు" వార్తా పత్రికలో "విలేకరులు" అని తఱచుగా వాడబడుతోంది. అది యీ దృష్ట్యాను, శ్రీ రవ్వావారి దృష్ట్యాను అసాధువే గదా. కాని కొందఱు అలా ఉచ్చరిస్తున్నారు కాబట్టి అలా ఎందుకు వ్రాయకూడదు అని సహేతుక ప్రశ్న వేయవచ్చు.

దీనికి సమాధానం "చక్కని తెలుగు" అన్న పుస్తకంలోనే చక్కగా చెప్పబడింది: "వ్యావహారిక భాషంటే మాట్లాడేటట్లు రాయడం కాదు," అని. అంటే ఎవరి మాట్లడే పద్ధతినైనా ఉన్నదున్నట్లు వ్రాయటం సవ్యంకాదు అని ఇందులోని భావం. "వాడొచ్చాడు" అన్న ప్రయోగం సర్వసాధారణమయింది, "వాడు వచ్చాడు"

అన్న పదాలకు మారుగా; ఎందుకంటే అలా మాట్లాడుతున్నారు కాబట్టి. "వచ్చాడు" అన్న శబ్దంలోని "వ" నలిగిపోతోంది. మఱి, "ఆడొత్తేనో" అని వ్రాయవచ్చునా లేదా, అలా ఎందుకో "బోల్డోట్లొత్తయ్యి" అన్న వాక్యం తీసుకోండి. ఇలాకూడ మాటల సందర్భంలో కొందఱు అనవచ్చు, అర్థం "బోలెడు వోట్లు వస్తయ్యి" అని. ఇలా వ్రాయవచ్చునా, ఎందుకు వ్రాయకూడదు? అన్న ప్రశ్నలు రేకెత్తుతాయి.

నేను మనవి చేయదలచుకొన్నదేమంటే గిడుగువారు అన్నట్లు "ఏ భాష అయినా కూర్చి వ్రాయడము శిల్పము వంటిది." నలుగురు కూర్చుండి, లేక బజారులో గబగబా నడుస్తూ మాట్లాడేది యధాతథంగా వ్రాస్తే అది సారస్వతం అవుతుందా? అపార్థం చేసుకోవద్దు, నాటకంలో ఒక పాత్ర, లేక కొందఱు కలిసినప్పుడు సంభాషణలో ఉపయోగించబడే భాష నిశ్చయంగా ఉపయోగించ వచ్చును– గురజాడవారి కల్యాశుల్కంలో లాగా. అది శిల్పమవుతుంది. కాని యీ విశిష్ట సందర్భంలో కాక మొత్తమంతా మనం మాట్లాడటానికి జిరాక్సు కాపీయో, ఫోటోనో తీస్తే అది సారస్వతం కాకపోవచ్చును, చాలపట్ల కాదు కూడ. అది "శిల్పం" లాగ పొసగ వలసి ఉంటుంది.

ఈ అభిప్రాయంతో మీరు అంగీకరించినా, అంగీకరించకపోయినా, శబ్ద స్వరూపం మార్చే అధికారం ఎవరికి ఉంది? బహుళంగా అపశబ్దాలు–రాయడం, పాత, కొత్త వంటివి–ఉపయోగించటం జరుగుతే కొన్నాళ్ళకు ఈ పదాలే ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు పరిచితములవుతాయి; "ప్రాత" అన్నది నిజంగా "క్రొత్త" గా వినిపిస్తుంది.

రచయితలకు భాషను సంరక్షించవలసిన బాధ్యత ఉంది. దీనిలో ఒక భాగం శబ్దస్వరూపం నిలబెట్టటం. గ్రాంధికం నుంచి వ్యావహారికంలోకి రావటమంటే వాక్యస్వరూపం, క్రియాపద–ఉపయోగం, లౌకికంగా మారటం కాని, శబ్దాల స్వరూపం మార్చటం కాదు. "వాడొచ్చాడు" "నా కోట్లెయ్యి" అన్న ప్రయోగాలు వ్రాతలో బహుళంగా నిల్చిపోతే, "వచ్చాడు," "వోటు" అన్న పదాలను మనం మఱచిపోయి, "ఒచ్చాడు," "ఓటు" అన్నవే అసలు శబ్దాలు అని అనుకునే స్థితి వస్తుంది. "ఏం వస్తే" అని అంటే, దానికి సమాధానమౌతుంది, రచయిత తన బాధ్యతను సమగ్రంగా నిర్వహించటం లేదు అని ప్రతిపాదించటం తప్ప ? ఈ ప్రతిపాదన తప్పు, రచయిత బాధ్యత "ఒచ్చాడు" "ఓటు" వంటి పదాలను చెలామణిలో ఉంచటమేనని అనుకుంటే, ఇక చెప్పేది ఏమీలేదు. క్రమంగా ఏ పదమ్మైనా ఎలా అయినా మార్చి వ్రాయవచ్చు, కొందఱు అలా మాట్లాడుతున్నారని చెవుతూ. "చెంపగులుద్ది" అన్న ప్రయోగం చూడండి, "చెంప పగులుద్ది" అని వ్రాస్తే "చెంప, పగులు" అన్న శబ్దాలయినా నిలిచి ఉంటాయి. "లుద్ది" అన్న క్రియాపదం "తుంది" అన్నటువంటిదే. రెండవది శిష్ట వ్యావహారికం అంటున్నారు, అందువల్ల మొదటిది కాదు, ఇదే వాడవలెను, అంటున్నారు, ఇది సర్వ జన సమ్మతమా?

ఈ వ్యాసం వ్యావహారిక భాష మీద కాదు, అది ఎలా ఉండాలి అన్న అంశం మీద కాదు, వీటి మీద అక్కడక్కడ కొన్ని వాక్యాలు తప్పనిసరిగా దొర్లినా. (ఆ అంశం అనతికాలంలోనే మనం ఊహించని రీతిని ప్రజ్వలిస్తుంది.) ఇది శబ్ద స్వరూపం మీద, అది నిలబెట్టవలెనన్న ఊహమీద. సంస్కృత శబ్దాలు తప్పుగా ఉచ్చరించినా, వ్రాసినా ఇంకా దేశంలో కొంత ఈసడింపు ఉంది. "బారత ప్రదాని" అనరాదు, "భారత ప్రధాని" అనాలని ఇంకా అభిప్రాయం గట్టిగానే ఉంది. "చక్కని తెలుగు" పుస్తకంలోని ఎన్నో తప్పొప్పుల పట్టికలలో ఇది విశదమవుతుంది. "ఆశక్తి" కాదు "ఆసక్తి" ఒప్పు అని, "దన్యుడు" కాదు, "ధన్యుడు" అని, "హస్తమించు" కాదు "అస్తమించు" అని, అందులో ఉంది. సంస్కృతం మాటల వర్ణక్రమం మొదలయినవి "మార్చకుండా ఉండాలి" అని ఆ పుస్తకంలో ఉన్నది. ఇదే తెలుగు పదాలకు ఎందుకు వర్తింప చేయరాదు? రచయితలు "క్రొత్త", "వ్రాయటం" అని వ్రాస్తే ఏం అనర్థం వస్తుంది? వ్యావహారిక భాషకు ద్రోహం జరుగదు; తెలుగు శబ్దం శాశ్వతత్వానికి దోహదం చేసినట్లు అవుతుంది.

పైన పేర్కొన్న సంస్కృత శబ్ద స్వరూపానికి కూడ మన "మీడియా" ముప్పు తేగల సమర్థక స్థానంలో ఉన్నాయని మనం మఱువరాదు. టివీలోను రేడియోలోను ప్రతి ఉదయం సాయంత్రం "బారత ప్రదాని", "ముక్య విదానం" అంటూ మ్రోగితే – "విలేకరు" లని వ్రాస్తున్నట్లే – కొన్నాళ్ళకు పిల్లలకు అవే అసలు శబ్దాలు కాబోలుననిపిస్తుంది. ఈ ఇక్కట్టును ఆదిలోనే సరిదిద్దవలసి ఉంది, అది ఇక్కట్టు అన్న అవగాహన ఉంటే. ఆ శబ్దాలు కూడ "రాయడం" లాగానే కావచ్చును.

మఱొక విధమ్మైన నవీన రచనావిశేషం గమనించుదాం. "రాముడొచ్చాడు" అనటంలో "వ" మ్రింగివేస్తే, "నీ అవసరంవుంది," రాముడు వున్నాడు, "వొకడు కనిపించాడు" వంటి వ్రాతలలో లేని "వ" కారం ఇముడ్చడం జరుగుతోంది. "నీ అవసరముంది," లేదా "ఉంది", "రాముడున్నాడు" లేదా "ఉన్నాడు," "ఒకడు కనిపించాడు" అని సవ్యంగా వ్రాయవచ్చును గదా. ఇలాంటి "వ" కార స్వీకారంలో సాధారణోచ్చారణ అన్న మిషకు కూడ చాలపట్ల తావులేదు. "వాడున్నాడు" అని మాటల వరుసలో అంటాము కాని, "వాడు వున్నాడు" అని నిశ్చయంగా అనమే. (అందున శిష్ట వ్యావహారికం వ్రాయవలెననేవారు!) "ఎగిరి యుంటుంది" అనే బదులు, యడాగమం తొలగించి "ఎగిరి ఉంటుంది" అని వ్రాయవచ్చు – "ఎగిరి వుంటుంది" అనక్కరలేదు. "ఊరిలో నున్నారు" బదులు, ద్రుతము తొలగించి "ఊరిలో ఉన్నారు" అనవచ్చు. "వూరిలో వున్నారు" అని వ్రాయనక్కరలేదు, లేనిపోని "వ" కారం దిగుమతి చేసుకుని.


ఈ వ్యాసం వ్యావహారిక భాషను గుఱించి కాదు, శబ్ద స్వరూపాన్ని గుఱించి. శబ్దంయొక్క నిసర్గ స్వరూపం భావితరాల వారికి నిలబెట్టవలసిన బాధ్యత రచయితల మీద ఉంది. ఇలా ఆదేశించగల వ్యాకరణం కాని పాఠశాలలో బోధన క్రమం గాని యీనాడు మృగ్యం కాబట్టి, రచయితల స్వయంనిర్ణయమే దీనికి రక్ష. మీడియావారు కూడ సహకరించవలసి ఉంటుంది.

చివరకు రెండు మాటలు: ఒకటి: సంభాషణను నాటకీయం చేసేప్పుడు ఒక పాత్ర "ఎలా రాస్తున్నావోయి" అన్నాడని వ్రాయవచ్చును; కాని నన్నయ లేక శ్రీశ్రీ ఇలా "రాశాడు" అనటంకంటే "వ్రాశాడు" అని రచయిత తన వాక్యంగా వ్రాయడం మంచిది.

రెండు: చైతన్యం కాని, శృంఖల విముక్తి కాని యధేచ్ఛగా అనుభవిస్తున్న తెలుగు రచయితలకొక మనవి. "రాయడం" అని ఎక్కువమంది వ్రాస్తున్నా, "వ్రాయటం" అని వ్రాసేవారిని ఈసడించవద్దు. వారిది ఛాందసం కాదు, అని దయయుంచి జ్ఞప్తి ఉంచుకోండి.

ఈ విజ్ఞప్తి ఒక్క "వ్రాయటా" నికే కాక అలాంటి ఎన్నో శబ్దాలపరంగా చెల్లుతుంది.

నేను భాషాశాస్త్రవేత్తను కాదు, భాషను ఉపయోగించే రచయితను మాత్రమే..... ✿



# Arya International Communications Corporation

ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

***ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.***

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

## 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# ప్రవాసాంధ్రుని కానుక ఈ నవరంగ మాలిక

చేయెత్తి జైకొట్టు తెలుగోడా *
గళమెత్తి పూరించు మా మంచివాడా
జగమెరిగినవాడ చేవగలవాడ
బిక్కుబిక్కున దిక్కులు చూడంగనేల
ఒంటరివాడని ఊహించకోయి
విషాదయోగంబు అంటనీకోయి
సంశయంబులనెల్ల సడలింపవోయి
పడమటి సంధ్యారాగము అల్లనదె నీదోయి
భారతమాత నీకు కొండంత పెట్టు
నూరుకోట్లమంది నీ అండగనుండు
గోదారి కృష్ణమ్మ నీ మదిలోనుండు
నీ మంచి నీకెపుడు శ్రీరామరక్ష
నీ విద్య నీ వినయము నీకెపుడు కాపు
నీవు నేర్చిన సైన్సు నీదు యంబిబియస్సు
విశాఖ తిరుపతి హైద్రాబాదు దోయు
లేదోయి తిరుగు దానికి జగమెల్లెడల
తెల్లదొర తనము పోయింది, దాని హద్దులు కూలె
టాగూరు–గాంధీ యుగము ఉవ్వెత్తు పొంగగా
వివేకనంద, జహ్వారు చీకటిని తోలేరు, బాటను వేసేరు
తమసోమా జ్యోతిర్గమయ యంచు పదండి పైపైకి
నాలుగు గోడల నడుమ నలిగినది చాలు
పరపాలనా సంకెళ్ళు పది శతాబ్దాలు
రానె రానే వచ్చె ఇరువది పై నొక్కటి
వేగ వేగా తెచ్చె అమృత కిరణాలు
చూడంగ చూడంగ భూగోళమంతయు చిన్న
ఏరిండియా డెల్టా విమాన మెంతయును మిన్న
బెజవాడ విశాఖ దూరాలు కాదోయి
ఇంటర్‌నెట్టు లోన నిముషాలలో కదోయి
ఫ్లషింగు గణపతి పగడాల కాంతి
హూస్టను మీనాక్షి ఇంతి పూబంతి
పిట్సుపురి నెలవైన కశ్రీనివాసుండు
సుఖ శాంతుల నిచ్చు పాతాళఖండంబు
టాకోబెల్ పిజాహట్ ఇక తప్పదోయి
మిసిసిప్పి మసాలా కావకాయ గోగూర జతకల్పవోయి
తెలుగు గడ్డకు నీవు వారధివి గదన్న
ప్రవాసాంధ్ర కానుక ఈ నవరంగ మాలిక

* కీర్తిశేషులు రాయప్రోలు సుబ్బారావుగారి
స్మృతాంజలితో...

--పులవర్తి రామరాయకవి
Iselin, NJ





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.


• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*




*Interest savings are based on a 30 year, $100,000 loan with an interest rate of 8.875% and a total payment of $1,100.*

U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**


908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



**$ave**
$50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

న్యూజెర్సీ కథల పోటీల్లో ఉత్తమంగా ఎంపికై
రూ. 1000 గెల్చుకున్న కథ

# బాధ్యత

"ఏవండీ"

నా భార్య పిలుపుతో మ్యాగజైను తిరగేస్తున్న నేను ఆమె వైపు తిరిగి "ఏమిటి?" అన్నాను.

స్నానం చేసి తీరిగ్గా కూర్చుని మ్యాగజైను చూస్తుంటే, నా భార్య 'ఏవండీ' అంటూ పిలవడం నాకు విసుగని పించింది.

"మీ నాన్న దగ్గర నుంచి మీకు ఉత్తరం వచ్చింది."

అప్పటిదాకా నాలో వున్న నిరాసక్తత ఆమె అన్న మాట లతో పటాపంచలైపోయింది. భార్య చేతిలో వున్న ఉత్తరం తీసుకున్నాను. ఆ ఉత్తరం ఆసక్తితో చదవసాగాను.

శశిధర్‌కు,

నాన్న ఆశీర్వదించి వ్రాయునది. నేను ఇక్కడ మం. నీవు అక్కడ క్షేమంగా వున్నావని తలు స్తాను. గత కొంత కాలంగా మీ అమ్మ ఆరోగ్యం బాగుండడంలేదని నీకు తెలును. నేను మీ అమ్మను డాక్టర్‌కు చూపించాను. డాక్టర్ పరీక్షలన్నీ చేసి, మీ అమ్మకు ఏదో గుండెజబ్బు వుందని చెప్పాడు.

ఆపరేషన్ చేయాలన్నాడు. హాస్పిటల్‌లో చేర్పడం, ఆపరేషన్ చేయించడం వంటి ఖర్చులన్నీ కలిపి లక్ష రూపాయల దాకా అవుతాయి. నేను నిన్ను డబ్బు ‍అడగడంలేదు. నువ్వు ఈ ఊరు వస్తే మీ అమ్మకు కొడుకు దగ్గర వున్నాడు' అనే ధైర్యం వుంటుంది. ి అమ్మ కూడా నిన్ను చూడాలని అంటోంది. బట్టి నువ్వు వీలు చూసుకుని ఈ ఊరు వస్తే బావుంటుంది. నువ్వు డబ్బు తేవక్కరలేదు.

ఇట్లు
నాన్న

ఉత్తరం చదివాక నాలో స్తబ్దత ఆవరించుకుంది. సోఫాలో కొద్దిసేపు మౌనంగా కూర్చుండిపోయాను నా భార్య వంటింట్లోకి వెళ్ళడం కూడా నేను గమనించలేకపోయాను.

"నువ్వు డబ్బు తేవక్కరలేదు. నువ్వు వస్తే చాలు" అన్న దానిలో మా నాన్నకు నా పట్ల వున్న అభిప్రాయం అర్థమవుతోంది. కానీ అందులో ఆయన తప్పు లేదు.

నేను ఇప్పుడు ఒక కంపెనీలో ఇంజనీరుగా పని చేస్తున్నాను. నెలకు నాకు వచ్చే జీతం ఎక్కువే రెండు సంవత్సరాల క్రితమే పెద్ద ఇల్లు కట్టిం చాను. నాకు లక్ష రూపాయలు సర్దడమంటే పెద్ద సమస్య కాదు. మా నాన్నకు నా మీద వున్న అభి ప్రాయాన్ని తలుచుకుంటేనే బాధ కలుగుతోంది. అయితే ఆయనకు ఆ అభిప్రాయం వుండడంలో ఆశ్చర్యం లేదు.

నాకు గుంటూరులో బ్యాంక్‌లో బ్యాలెన్స్ వుంది. మా అమ్మ, నాన్న వుండేది గుంటూరులోనే కాబట్టి నేను వెళ్ళాక డబ్బు తీసుకోవచ్చు.

నేను రేపు రాత్రి గుంటూరు వెళ్ళడానికి నిశ్చ యించుకున్నాను.

ఇలా ఆలోచించుకున్నాక కొంచెం స్థిమితపడ్డాను.

నా భార్య వంటింట్లో నుంచి వచ్చింది. "ఏం చేయదలుచుకున్నారండీ?" అంటూ నన్ను ప్రశ్నిం చింది.

నా నిర్ణయం గురించి చెప్పాను.

"ఏమండీ మీరు ఏమీ అనుకోనంటే మీకొక

పి.వి.శ్రీనివాసమూర్తి

సలహా చెప్పనా" నా శ్రీమతి నాతో అంది.

"చెప్పు" నేను అన్నాను.

"మీరు ఏమీ అనరుగా"

"ఏమీ అనను." ఆమె ఆ ఉత్తరం గురించే ఏదో మాట్లాడుతోందని అర్థమవుతోంది. తరువాత ఆమె ఇంకా ఎన్నాళ్ళు బ్రతుకుతుంది. కాబట్టి మీరేమీ మీ అమ్మకు సహాయం చేయక్కరలేదు. ఆ డబ్బును మరొకదానికి వినియోగించుకోవచ్చు. అంతేకానీ అనవసరంగా ఖర్చు చేయకండి" చెప్పడం ఆపి నావైపు చూసింది.

నేను మౌనంగా వుండిపోయాను.

నా మౌనాన్ని చూసి నా భార్య "ఏమిటి? ఏం మాట్లాడరు?" అంది.

"ఆ విషయాలు నేను చూసుకుంటానులే" అని ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చాను.

"ఏమిటి ఈ మనుషులు. చిన్నప్పటి నుంచి తమను పెంచి పోషించిన తల్లిదండ్రుల పట్ల ప్రవర్తించాల్సిన పద్ధతి ఇదేనా?" అనుకునే ఆర్ద్రత ఆమె లేదేమో.

నా మనసంతా అల్లకల్లోలంగా వుండడంతో ఆ రాత్రి నాకు సరిగ్గా నిద్రపట్టలేదు.

* * *

నేను మా కంపెనీ మేనేజర్‌ను ఒక వారం రోజులు సెలవు కావాలని అడిగాను. ఆయన నాకు సెలవు మంజూరు చేశాడు.

రాత్రి ఏడయ్యాక నా మిత్రుడు శ్రీహరి ఇంటికి వెళ్ళాను. మా నాన్న వ్రాసిన ఉత్తరం గురించి చెప్పాను. అది విన్నాక "అయితే ఏం చేద్దామనుకుంటున్నావు?" అన్నాడు.

"ఈరోజు రాత్రి మా ఊరు వెళదామనుకుంటున్నాను" నేను చెప్పాను.

"వెళ్ళు. కానీ ఈ డబ్బు గురించి ఏమీ ఆలోచించకు. అవన్నీ మీ నాన్న చూసుకుంటారు. మధ్యలో నువ్వు ఇరుక్కోకు. నీకూ పెళ్ళీడుకు వచ్చిన కూతురు వుంది" అన్నాడు శ్రీహరి.

నేను చిరునవ్వు నవ్వాను.

మరొక పది నిముషాల తరువాత నేను మా ఇంటికి వచ్చేశాను.

రాత్రి తొమ్మిదింటికి మా ఊరు వెళ్ళే రైలు ఎక్కాను. జనాలు ఎక్కువ లేకపోవడంతో కిటికీ ప్రక్కన కూర్చునే అవకాశం లభించింది.

రైలు వేగంగా ప్రయాణిస్తోంది. నా ఆలోచనలు అంతకన్నా వేగంగా సాగుతున్నాయి.

మాది ఒక మధ్యతరగతి కుటుంబం. నా తల్లిదండ్రులకు ఒక కూతురు తరువాత కలిగిన సంతానం నేను. అక్క నాకన్నా మూడు సంవత్సరాలు పెద్ద. నాకు ప్రైవేటు కాలేజీలో ఇంజనీరింగ్ సీటు వచ్చింది. జీతం తప్ప పై సంపాదనలు లేని మా నాన్న డబ్బు కోసం వెనుకాడకుండా నన్ను ఇంజనీరింగ్ చదివించారు. ఇంజనీరింగ్ చదివాక నాకు తొందరగానే ఉద్యోగం వచ్చింది. ఇప్పుడు నేను మంచి పొజిషన్‌లోనే వున్నాను. దీనికి కారణం అప్పుడు మా నాన్న నన్ను ఇంజనీరింగ్ చదివించడమే. అందుకు నేను ఆయన పట్ల ఎంతో కృతజ్ఞతను ప్రదర్శించాలి. కానీ నేను ఆయన పట్ల కృతజ్ఞతతో వున్నానా?

మా నాన్న దాదాపు పద్నాలుగేళ్ళ క్రితం రిటైరయ్యారు. అప్పటికి నా వయస్సు ముప్పై రెండు సంవత్సరాలు. అప్పట్లోనే నాకు నెలకు ఐదు వేలు వచ్చేది. మా నాన్నకు గుంటూరులో ఒక సొంత ఇల్లు వుంది. నాన్న రిటైరయ్యాక అమ్మ, నాన్న అక్కడే వుంటున్నారు. ఒకసారి నేను గుంటూరు వెళ్ళాను. అప్పుడు మా నాన్న నాతో 'ఒరేయ్. మాకు ఇక్కడ డబ్బు ఇబ్బందిగా వుంది. నెలకు కొంత డబ్బు పంపించవా' అని

నోరుతెరచి అడిగారు.

ఎంతో కష్టపడి పెంచిన తండ్రి నన్ను అడిగారు అని ఆలోచించకుండా వెంటనే 'నాన్నా. నాకూ పిల్లలు వున్నారు. మేము వుండేది పట్టణంలో. అక్కడ ఖర్చులు ఎక్కువ. డబ్బు పంపించడం కుదరదు నాన్నా' అనేశాను. అంతే, తరువాత నాన్న ఒక్క పైసా కూడా అడుగలేదు.

డబ్బు అవసరం వచ్చినా కూడా నన్ను అడుగలేదంటే నాన్నకు వున్న ఆత్మాభిమానం అర్థమవుతోంది. తరువాత నేను అలా ఎందుకు అన్నాను అని బాధపడుతూనే వున్నాను. నేను కృతఘ్నుడిని. నేను ఆరోజు అలా ప్రవర్తించి వుండవలసింది కాదు. నాన్న నాకు పెట్టిన దానితో పోలిస్తే, నన్ను అడిగింది చాలా తక్కువ. ఇదేమీ ఆలోచించకుండా నేను కృతఘ్నుడిలా ప్రవర్తించాను.

రైలులో కిటికీ ప్రక్కనే కూర్చోవడంతో చల్లని గాలి వీస్తోంది. ఆలోచనలతో నాకు నిద్రపట్టడంలేదు.

రెండు నెలల ముందే అమ్మకు అనారోగ్యంగా వుందని తెలియడంతో అప్పుడు గుంటూరు వెళ్ళి వచ్చాను. మా నాన్న, నన్ను రమ్మని ఉత్తరం వ్రాయడంతో మరలా ఇప్పుడు వెళుతున్నాను.


నాకు ఇప్పటికీ ఒక ప్రశ్నకు జవాబు దొరకడంలేదు. చిన్నప్పటి నుంచి తమను పోషించిన తల్లిదండ్రుల పట్ల కొంతమంది ఎందుకు చెడుగా ప్రవర్తిస్తున్నారు? ఆ చెడుగా ప్రవర్తించే వాళ్ళల్లో నేను వున్నాను. కానీ ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారు?

నా భార్య మాటల ద్వారా కానీ, నా మిత్రుడు శ్రీహరి మాటల ద్వారా కానీ అర్థమయ్యేదేమిటంటే తల్లిదండ్రులు పెద్ద వాళ్ళయ్యాక, వాళ్ళకు చేసే ఖర్చు అనవసరమని. కానీ పిల్లలను పోషించే సమయంలో, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసే ఖర్చు అనవసరమని భావిస్తున్నారా. లేదు. మరి అటువంటప్పుడు కొంతమంది పిల్లలు పెద్దవాళ్ళయ్యాక, తమ తల్లిదండ్రుల పట్ల చెడుగా ఎందుకు ప్రవర్తిస్తున్నారు?

మిగిలిన వాళ్ళ విషయం వదిలేసినా, కష్టపడి నన్ను చదివించిన మా నాన్న 'నెలకు కొంత డబ్బు పంపుతూ వుండు'

అంటే నేను వెంటనే

'కుదరదు' అని ఎలా



చెప్పాను. నాకు ప్రైవేటు

కాలేజీలో ఇంజనీరింగ్


సీటు వచ్చినప్పుడు, మా నాన్న 'ప్రైవేటు కాలేజీలో చదివించడం కుదరదు' అని వుంటే ఎలా వుండేది?

నాకు ఎడతెరిపి లేకుండా ఆలోచనలు వస్తూనే వున్నాయి. ఈ ఆలోచనలతో ఎప్పుడు నిద్రపోయానో కానీ మళ్ళీ తెల్లవారు జామున మూడింటికి మెలకువ వచ్చింది.

రైలు మా ఊరును చేరుకోవడానికి ఇంకా అరగంట పడుతుంది. బయట అంతా నా మనసులాగానే చీకటిగా వుంది.

మరో అరగంటలో రైలు మా ఊరును చేరుకుంది.

నేను నా సూట్‌కేసు తీసుకుని రైలు దిగాను. అక్కడి నుంచి ఆటోలో మా ఇల్లు చేరుకునేసరికి




మరో పది నిముషాలు పట్టింది. నేను మా ఇంటి గేటు తెరచి లోపలకు వెళ్ళాను.

అందరూ గాఢనిద్రలో వున్నారు. ఏమాత్రం అలికిడి లేదు. కాలింగ్‌బెల్ నాలుగుసార్లు కొట్టాక అప్పుడు తలుపు తెరుచుకుంది. నాన్న తలుపు తీశారు. బహుశా నేను రానని అనుకున్నారేమో నన్ను చూసి ఆశ్చర్యపోయారు.

అమ్మ నన్ను చూడగానే చాలా ఆనందించింది.

పావుగంట సేపు కబుర్లు చెప్పుకున్నాక, నాన్న "కొద్ది సేపటిలో ఎలాగూ తెల్లవారుతుంది. అంతవరకు పడుకో. రైల్లో నిద్ర పట్టిందో, లేదో" అన్నారు.

నాకు పడుకోవాలని లేదు. కానీ నా కోసం అమ్మ, నాన్న మేలుకునే వుంటారని పడుకున్నాను.

* * *

ఉదయం ఎనిమిదింటికి నేను, నాన్న కాఫీలు త్రాగుతున్నాము.

నేను మా అమ్మ గురించి ప్రస్తావిస్తూ "డాక్టర్ ఆపరేషన్ ఎప్పటిలోగా చేయాలన్నారు" అని మా నాన్నని అడిగాను.

"ఎంత తొందరగా చేస్తే అంత మంచిది అన్నాడు" ముక్తసరిగా బదులిచ్చారు మా నాన్న.

"అయితే ఏం చేద్దామను కుంటున్నావు?" నేను మా నాన్నని అడిగాను.

"రెండు వారాల్లోగా మీ అమ్మకు ఆపరేషన్ చేయిద్దామనుకుంటున్నాను."

"మరి డబ్బు"

"డబ్బుదేముంది. అదే వస్తుంది. అప్పు చేస్తాను. అది కుదరకపోతే ఇంటికి తాకట్టు పెట్టడమో, అమ్మడమో చేస్తాను. మనిషి ప్రాణాలకన్నా అది విలువైనది కాదు కదా" అన్నారు.

ఆ మాటలు విన్న నాకు ఏం చేయాలో తోచ లేదు. ఈ సంభాషణ ఎవరైనా విన్నా, అది తండ్రీ కొడుకుల మధ్య జరిగిన సంభాషణ అనుకోరు.

"నాన్నా నీ ఎదురుగా నీ కొడుకు వున్నాడను కుంటున్నావా. లేకపోతే పరాయి వాళ్ళు వున్నారను కుంటున్నావా. అప్పుడు నువ్వు డబ్బు అడిగినప్పుడు నేను 'కుదరదు' అన్నాను. అది నా తప్పే. చిన్నప్పుడు నేను చేసిన తప్పులను సరిదిద్దిన మీరు, నేను పెద్దయ్యాక చేసిన తప్పులను సరిదిద్దలేరా. ఆనాడే "నేను నిన్ను పోషించాను. నిన్ను డబ్బు అడిగే హక్కు నాకు వుంది అని నన్ను అడుగవచ్చు కదా" నేను కొంచెం గట్టిగానే మాట్లాడాను. నా మాటలకు మా అమ్మ కూడా వచ్చింది.

"..... నాన్నా. ఇంక ఎప్పుడూ మీరు అలా మాట్లాడవద్దు. అమ్మ ఆపరేషన్‌కు అయ్యే డబ్బు నేను సర్దుతాను. అమ్మకు ఆపరేషన్ అయ్యేంతవరకు నేను ఇక్కడే వుంటాను. డాక్టర్‌ను కలిసి, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా చేయిద్దాము" మళ్ళీ నేను అన్నాను.

మా నాన్న ఆలోచనలో పడ్డారు.

నేను ఆలోచిస్తూ వుండడంతో మా ముగ్గురి మధ్య నిశ్శబ్దం నెలకొంది.

'బాధ్యత' అనేది మనిషిని వెంటాడుతూనే వుంటుంది. నా తల్లిదండ్రులు పెద్దయ్యాక వారిని పోషించవలసిన బాధ్యత నామీద వుంది. మా నాన్న నన్ను డబ్బు అడిగినప్పుడు, నాకు డబ్బు ఇవ్వవలసిన బాధ్యత వుంది. నేను 'ఇవ్వను' అని అన్నప్పుడు, మా నాన్నకు 'ఎందుకు ఇవ్వవు!' అని అడిగే హక్కు వుంది.

నేను నా బాధ్యతను విస్మరించాను. అది చాలా తప్పే. మా నాన్న తనకు వుండే హక్కును వినియోగించుకోలేదు.

"సరే. నీ ఇష్టం వచ్చినట్టు కానీయ్" అన్నారు మా నాన్న.

"ఎంత మంచి మాట అన్నావు నాన్నా. నాకు ఇప్పుడు ఎంత ఆనందంగా వుందో తెలుసా" అన్నాను నేను.

నాన్న అమ్మతో "మార్కెట్‌కు వెళ్ళి కూరగాయలు తెస్తాను. సంచీ ఇలా ఇవ్వు" అన్నారు.

అమ్మ నాన్నకు సంచీ అందించింది.

"మార్కెట్‌కు నేను వెళతానులే నాన్నా. నాకు ఈ ఊరు బాగానే తెలుసు కదా" అన్నాను నేను మా నాన్న చేతిలో సంచీని తీసుకుంటూ.

# Usha Avva, M.D.

## Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

## PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

**CALL VIJAYA**
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**



# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE
CARDS ALSO AVAILABLE

**F97029106:**కౌండిన్యసగోత్రం, తెలుగు బ్రాహ్మణ వధువునకు- 26, 5' 1½", ఎం.ఏ, కంప్యూటర్స్‌లో పి.జి. డిప్లొమా, సంగీతంలో సర్టిఫికెట్, హైదరాబాదు ఆకాశవాణి వీణ కళాకారిణి-వివాహవిషయమై తెలుగు బ్రాహ్మణ కుటుంబం నుండి సంప్రదించండి. అమ్మాయి ఇటీవల ఇండియానుండి వచ్చి న్యూజెర్సీలో ఉన్నది. తెల్లని రంగు, సాంప్రదాయమైన కుటుంబం, వీణ, గాత్రంలో ప్రావీణ్యత గల ఈ అమ్మాయికి మంచి చదువు, ఉద్యోగం, సంగీతం అంటే గౌరవంగల అబ్బాయిలు లేక వారి కుటుంబం వారు సంప్రదింపులకై (908) 617-1290 పిలవమని కోరుతున్నాము.

**F97029206:** Hindu parents invite alliance for Attorney daughter, US citizen, very beautiful, fair, raised with Indian values, 27,5'4", from MD's, Attorneys and/or MBAs aged 27-32 yrs. Caste no bar. Interested parties can send their recent photograph and biodata to P.O. Box 7283, Hudson, FL 34674

**F97039305**: Telugu Brahmin parents invite correspondence for their daughter 25'/5'5", fair complexion, born and raised in US - fromUS raised medical professionals. Please respond with phot and biodate to address below.

**F97039405:** Alliance invited for Telugu Srivaishnava Brahmin girl in India, 25 yrs, 5'5", very beautiful, well educated, seeking Telugu Brahmin boys, well-settled docotrs, engineers, professionas. Reply with returnable photograph and horoscope details. Please also call: (908) 845-4525

**F97059503:** Sister invites correspondence for her sister's daugher, 21 yrs., bautiful, 5'6", in final year MS in microbiology in India. Kasyapasa Gothram. Please call (718) 939-3763 during evening hours Estern Time.

**F97059603** Inquiries invited fromgrooms for a pretty American raised petite bride of 29 years, who has a Master's in Bio-Engineering. Parents South Indian Brahmins. Call after 7PM EST (508) 881-3968.

**F97079701:** Andhra Brahmin parents invite allliance from Non-Harithasa. Telugu Brahmin professionals from Tri-State, with good family background for their daugher, 31, PhD and working in NYC. Please contact the following numbers.

**M97027106:** Hindu parents invite alliance for a very attractive, handsome, ambitious entrepreneur son 28/5'10" pursuing MBA from beautiful MDs, Attorneys, MBAs 23-27 yrs, 5'4" to 5'7" tall. Please reply with biodata and picture to P.O. Box 7283, Hudson, FL 34674. Caste no bar.

**M97057203:** Telugu Niyogi, Koundinyasa Gothram family invites correspondence for their brother's son, brilliant, handsome, living in India. The boy did BE and MBA (stood first in the univ.). Please call (718) 939-3763 after 6PM EST.

**M97057303:** US born, 7/26/68, 5'9", 140 lbs., Kamma, fianl year/Chief Resident in Neurosurgery seeks marriage with beautiful, US cultured, educated girl, final year medical/resident. E-mail: ryalaman@pica.army.mil .Pl also call (908) 879-7034 and ask for Rao Yelamanchili

**M97067502:** Alliance invited for a BE (Comp.Sci), Aruvela Niyogi, Goutamasa Gothram, working for American Airlines, Dallas, 27 yrs, 5'8", very fair boy, from fair complexioned, 5'2"-5'5" girls, any degree and from good family background. Please all (817) 545-4560 or send E-mail to: Srinivas_prasad@amrcorp.com.

**M97077601:** Uncle invites correspondence from engineers or studying MS, preferably velama boys for a beautiful 22yrs. 5'2", BS, Green Card Holder. Citizenship soon. Please reply with photo to the following address: 850, 49th St., #6A, Brooklyn, NY 11220.

**M97077701:**Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8.5", fair complexion, green card holder, software systems qualified and working for an international computer company in Atlanta. Please call (610) 391-1473

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

### అప్పులు

"అమ్మయ్య! అప్పుల వాళ్ళకి సమాధానం చెప్పకునే బాధ ఇవాళ్టికి తీరింది!" అన్నాడు సురేష్

"అప్పులన్నీ తీర్చేసావా!" అడిగాడు వంశీ.

"లేదు సమధానం చెప్పడానికొక మనిషిని ఏర్పాటు చేసుకున్నాను!" చెప్పాడు సురేష్.

– పి.వి.మురళీకృష్ణ





Open House: May 31 & June 1 10.00 AM to 6.00 PM

Next Program Begins June 14

# Logistic Computer Training

*A Computer Training School With a Difference*

*Guaranteed job for the Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

*Logistic Solutions, Inc. (LSI)*
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
Visit us at: www.logistic-solutions.com

* Subject to compliance with LSI's criteria

*With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in*

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

Learn from the basics and become a Computer Pro in 160 hours

*1-888-LSI TRAIN*

Panasonic Littmann™ SHARP CROSS®

# BUY RITE ELECTRONICS

AMPLE FREE PARKING

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

*We thank you for your continued patronage*

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Nintendo® SONY Moulinex aiwa SEIKO PARKER CITIZEN CASIO Canon PRESTO®

Oster® American Tourister Samsonite® TDK. GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN

1196/1097

సిపాయిల తిరుగుబాటుకు వ్యతిరేకంగా చేసిన అత్యాచారములకు మంగళహారతులు పాడినవాడు, భారతీయుల అభిమాన ప్రశంసలందుకున్న వాడు కేన్నింగ్. అందరూ పల్లకీలెక్కేవాళ్ళే ఆ రోజుల్లో! పాపాత్ములు, అమాయకులు, పల్లకీ మోసేవాళ్ళు. దొరసానులకు (దొరగారి అమ్మగారు - మేంసాహిబ్) పల్లకీ మీదెక్కి పయనించడం ఓ మోజు, హంగు, అధికార రివాజున్నూ. తుదకు విక్టోరియా మహారాణిగారు కూడా ఓ భారతదేశీయుడ్ని ప్రత్యేకించుకుని తమ నౌకరుగా నియమించుకున్నారు. భారతీయులు నౌకర్ల పనికే ఉపయోగపడేవారా? ఎవరి మతం వారిదే! హిందూ వేద పండితులు భారతీయ సిపాయిలముందు బ్రిటిష్ పతాకాన్ని పువ్వులతో పూజ చేస్తే, ఆంగ్లేయ సిపాయిల మధ్య, వారి మతాధికారి తమ తమ మత విధానంలో పునస్కారాలు జరిపేవారు.

1841 లో మొదలైన డార్జిలింగ్ టీ పంట, ప్రపంచ విఖ్యాతి గాంచిన లిప్టన్ టీ గా మారి, భారతదేశానికే పేరు తెచ్చింది. ఇంగ్లాండులో, యిప్పటికీ చాలా మంది ఆంగ్లేయుల ఇళ్ళలో, భారతదేశ తేనీరు త్రాగితే కానీ ఆ రోజు వారు నిదురపోరు. "ఒకడ్నొకడు నెట్టుకుంటూ, కొట్టుకుంటూ, త్రోసుకుపోతున్న జనానికి యింత అందమైన భవనమా! విక్టోరియా టెర్మినస్!" అని ఓ ఆంగ్లేయుడన్నాడు. బ్రిటిష్ పాలకులు భారతదేశంలో భవనాలు నిర్మించటంలో మొగల్ పాలకులకంటే తీసిపోలేదు. ఉదాహరణకు విక్టోరియా మెమోరియల్ సందర్శించండి. చెప్పుకోవాలంటే, అసలు సిసలైన భారతీయ రాజులు మాత్రం తక్కువ తిన్నారా యీ విషయంలో? వారు కట్టిన ఆలయాలెన్నో, కోటలెన్నో! ప్రస్తుత రాజకీయ నాయకులు మాత్రం తీసిపోయారా యీ కృషిలో? తాజమహల్ రూపురేఖలను మథురా తైల కర్మాగారపు పొగలు మాపుచున్నవే! కోణార్క్ దేవాలయ శిథిలాలు, పూరీ దేవాలయ అందాలు, ముఖలింగ ఆలయ రాతి వర్ణాలు ప్రకృతి లవణ మారుతానికి నిశ్శబ్దంగా ఆహుతి అగుచున్నవే! యాభై యేండ్ల స్వతంత్ర భారత సామ్రాజ్యంలో మన ప్రజాస్వామ్యం ఏ విధంగా పదిలపరుస్తోంది మన జాతీయ చరిత్రని?

నిజాములు, మహారాజులు, రాజులు, చక్రవర్తులు, జమీందారులు, మెహత్రాలు, రాణాలు, రావులు, సింగులు, జాంలు, వాలీలు మొదలైన పరిపాలకులు, చిన్నా పెద్దా, చరిత్రపుస్తకాల పుటల్లో శ్వాస కోల్పోయి శాశ్వత నిద్రలో మునకలేస్తున్నారు. వారు పరిపాలించిన రాజ్యాలెన్నో! వారు విభజించిన పరగణాలెన్నో! భారతదేశ గొప్పతనం ఫ్లోరా స్టీల్, డైవెర్, కిప్లింగ్ కథలలో కాలక్షేపం గురించి చదువుకునే పుట్టాలుగా మిగిలిపోయింది. సిపాయిల కలహం ముందు భారతదేశంలో బ్రిటిష్ వారి సంఘంలో మగవారిదే పైచేయి. కానీ, 1869 అనంతరం, భారతదేశంలో బ్రిటిష్ మహిళలకు ఒక ప్రత్యేక స్థానం (మేం సాహిబ్) మేర్పడింది. యాభై యేండ్ల స్వాతంత్ర్య ప్రసాదం అనంతరం కూడా, భారత ప్రజాస్వామ్యంలో మహిళ సమహక్కులు, సమస్థానం గురించి యింకా పోరాటం సాగించక తప్పలేదు. గవర్నర్ల కేంపులు, జింఖానాలు, క్లబ్బులు, విహార యాత్రలు, రూర్కీ చైర్లు, బాంబే బౌలర్సు, బెల్లీ బేండ్సు వంటి ఉల్లాస సంస్థలు తమ తమ ఆనందానికై ఆంగ్లేయులు ఆ రోజుల్లో నెలకొల్పారు. ఆంగ్లేయులు భారతదేశాన్ని విడచి వెళ్ళారు. కానీ, యిటువంటి సంస్థలు పోలేదు. మరో అవతారమెత్తి స్వదేశీయులకు (పెద్ద మనుషులకి) వారి ఉల్లాసకేంద్రాలుగా ఉపయోగపడుతున్నాయి.

జాన్ రిపెట్ట్ కరాన్క్ ఇండియన్ పోలీసు విభాగంలో 1909 లో చేరాడు. అతని తండ్రి, బెంగాల్ లో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్. అతని తాతగారు, సిపాయిల తిరుగుబాటు సమయంలో ఢక్కాలో న్యాయమూర్తి. అతని ముత్తాత బొంబాయి గవర్నరు. కరాన్క్ ముత్తాత తండ్రి బెంగాల్ సిపాయి బృందానికి జనరల్. ఇది బ్రిటిష్ వారికి ఆ రోజుల్లో వంశపారంపర్యం వచ్చే భారత ఉన్నతోధికార పదవులు, ఉద్యోగాలు. చాలా కాలం వరకూ భారతీయుల్ని ఆంగ్లేయులు మెట్టి ఉన్నత ఉద్యోగానికీ నియమించుకునేవారు కాదు. ఉదాహరణకు, చాలా కాలం వరకూ ఇండియన్ సివిల్ సర్వీసు పదవులలో భారతీయులు ఎంతటి చదువుకున్నవారైనమా, తెలివి కలవారైనమా, నియమింపబడేవారు కాదు. భారతీయులకు స్వతంత్రం వచ్చింది. ఈ వంశపారంపర్యం, ఉన్నతోధికార ఉద్యోగ పంపకం ధనవంతులైన వారి కుటుంబాలలో అంతరించాయా? రాష్ట్ర ముఖ్యమంత్రి పదవినుంచి, దేశం ప్రధాని సింహాసనం వరకూ, చాలామంది దేశ నాయకులలో,

తమ వంశంలో వారికి, తమ వారికి రాజ ముద్రికను అప్పగించాలనే తృష్ణ అధికమైందే! దేశాన్ని నడిపించే ఉన్నతోత్తమ పదవులకే ఇట్టి గ్రహచారం పడితే, చిన్న చిన్న ఉద్యోగాలకెగబడే ఆచారాలెలా వుంటాయి యాభై యేళ్ళ స్వతంత్ర దేశంలో!

కారన్వాలిస్ కి భారతీయుల పట్ల ఓ నీచమైన అభిప్రాయం యుండెడిదట - "ప్రతి భారతదేశీయుడు అపభ్రంశుడు అని నా గట్టి నమ్మకము". ఆ నమ్మకముతో అప్పటి బ్రిటిష్ సంస్థలో ఉన్నత హోదాలో పనిచేయుచున్న భారతీయ ఉద్యోగులను తొలగించి, ఆంగ్లేయ ఉద్యోగులను నియమించెనాతడు. అది 1789 లో ప్రబలియున్న పరిపాలనా విధానము. యాభై యేండ్ల స్వతంత్ర భారత భూమిలో అవినీతిపరులైన భారత ఉన్నతోద్యోగుల సంఖ్య తగ్గినదా? దేశ ప్రధానులే అవినీతి పరులైతే, సామాన్యుల గతులేమి, సంగతులేమి?

"మాకొద్దీ తెల్ల దొరతనము" అని స్వతంత్ర భారత సంగ్రామమున దేశభక్తి గేయాలు వ్రాయుచూ, పాడుచూ పోరాడిన స్వర్గీయ గరిమెళ్ళ సత్యనారాయణ పేరు విన్న వారు కొద్దిమంది మాత్రమే ప్రస్తుతం మిగిలియుంటే, అతని పేరు వినని వారెందరో, వేలకు వేలు. అటువంటి స్వాతంత్ర్య సమర యోధులకు మన ప్రజలు, రాజకీయ నాయకులు, మన దేశ చరిత్ర చాటిన కట్టడాలకు యిచ్చిన ప్రాముఖ్యము కన్న తక్కువ ప్రాముఖ్యము యిచ్చి గౌరవించుచున్నారు. ఆ శిల్పములు, ఆ ఆలయములు, ఆ కోటలు ప్రకృతి ధాటికి తట్టుకొనలేక నశిస్తున్నవి. మన స్వాతంత్ర్య సమర యోధుల చరిత్ర భారతీయ నవీన సాంఘిక దైనందిక పోరాటంలో కాలగర్భంలో కొట్టుకుపోయి, కనుమరుగైపోతోంది. ఎందరు నాయకులు, నాయకురాళ్ళు తమ జీవితాలను, ప్రాణాలను భరతమాత స్వాతంత్ర్యమునకై అర్పించారో!

కేనింగ్ (1856-62), ఎల్జిన్ (1862-63), లారెన్స్ (1864-69), మేయో (1869-72), నార్త్బ్రూక్ (1872-76), లైట్టన్ (1876-80), రిప్పన్ (1880-84), డప్పెరెయిన్ (1884-88), లేన్స్డౌన్ (1888-94), రెండవ ఎల్జిన్ (1894-99), కర్జన్ (1899-1905), మింటో (1905-1910), హర్డింగ్ (1910-1916), ఛెంస్ఫర్డ్ (1916-21), రీడింగ్ (1921-26), ఇర్విన్ (1926-31), విల్లింగ్డన్ (1931-36), లిన్లిత్గో (1936-43), వావెల్ల్ (1943-47) మరియు మౌంట్బేటెన్ (1947) వంటి ఎందరో తెల్ల దొరలు నాయకులుగా భారతదేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు గుప్పెట్లో బంధించారు. వారి పాలనలలో ఆచారాలెన్నో, దురాచారాలెన్నో, అనాచారాలెన్నో, వ్యవహారాలెన్నో, ఆక్రమణలెన్నో, దురాక్రమణలెన్నో, క్రోధనలెన్నో, ఆక్రందనలెన్నో! వీటన్నింటి మూలముగా, భారతీయులు, ఒకొక్క తెల్ల దొర నాయకత్వ కాలంలో అంచెలంచెలుగా మేల్కొని, ఒక్క త్రాటిపై నడవ ప్రయత్నించి, నడచి, తుదకు ఐక్యతతో స్వాతంత్ర్యానికై పోరాడారు. నిజానికి భారతీయ స్వాతంత్ర్య సంగ్రామం ఒక్క రోజున వున్నట్లుండి అంకురించి, మహావృక్షమై స్వాతంత్ర్య ఫలమును కాచినది కాదు!

1857-58 లో జరిగిన సిపాయిల తిరుగుబాటు భారత స్వాతంత్ర్య పోరాటానికి నాంది. దాన్ని "తిరుగుబాటు" అని ఆంగ్లేయులు పిలిచారు, చరిత్రకారులు నిర్ణయించారు. కానీ, అది మొట్ట మొదటి భారతీయ స్వాతంత్ర్య సంగ్రామం. 1875 లో ఆర్యసమాజం బొంబాయిలో స్థాపించబడింది. 1877 లో విక్టోరియా మహారాణి భారత సామ్రాజ్య చక్రవర్తినిగా చాటింపబడింది. 1885 లో భారత కాంగ్రెస్ బొంబాయిలో స్థాపించబడింది. బెంగాల్ 1905 లో విభజింపబడింది. ముస్లిం లీగ్ 1906 లో జన్మించింది. టాటా వారి ఉక్కు కర్మాగారం 1907 లో వెలిసింది. ఈ స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్న వ్యవధిలో, భారతదేశం పారిశ్రామిక రంగంలో తాపీగా ముందంజ వేసింది. మొదటి ప్రపంచ యుద్ధం 1914-1918 లో జరిగింది. భారత స్వాతంత్ర్య సమరం కొంత శక్తిని పుంజుకుంది. గాంధీగారు 1915 లో దక్షిణ ఆఫ్రికా నుండి తన స్వదేశానికి, భారత భూమికి తిరిగి వచ్చారు. అదే సమయంలో శ్రీ గోఖలేగారు అస్తమించారు. ఆ రోజుల్లోనే కాంగ్రెస్, ముస్లిం లీగ్ లు మైత్రి చేసుకున్నాయి. ఇది లక్నో నగరంలో జరిగింది. గాంధీగారు 1917 లో మొట్ట మొదటిసారిగా సత్యాగ్రహ దీక్షను బూనినారు. 1919 ఏప్రిల్ 6 న గాంధీగారు మరల సత్యాగ్రహం చేశారు. 1919 ఏప్రిల్ 13, భారతదేశ చరిత్రలో మరపురాని శోకమయ ఘట్టం - జలియన్వాలాబాగ్ మారణకాండ. ఎందరో అమాయకులు

అసువులు కోల్పోయారు. గాంధీగారు 1920 ఆగష్టు 1 న శాంతియుతమైన అసహాయోద్యమాన్ని ప్రారంభించారు. అదే రోజున శ్రీ బాలగంగాధర్ తిలక్ గారు పరమపదించారు. 1921 నవంబరు 17, వేల్సు రాకుమారుడు బొంబే నగరం విచ్చేయు రోజు. కల్లోలాలు ప్రారంభమయ్యాయి. మోతీలాల్ మరియు జవహర్లాల్ నెహ్రూలు పోలీసులచే బంధింపబడ్డారు. ప్రజలు అసహనంతో గోరఖ్పూర్ జిల్లాలో చౌరీచౌరా గ్రామంలో అశాంతిని లేవదీశారు 1922 ఫిబ్రవరి 4 న. 1922 మార్చి 10 న గాంధీగారు పోలీసులచే బంధింపబడ్డారు. శ్రీ చిత్తరంజన్ దాస్ గారు అధ్యక్షుడుగా, శ్రీ మోతీలాల్ నెహ్రూ గారు కార్యదర్శిగా 1922 డిసెంబరు 31 న స్వరాజ్య పార్టీని స్థాపించారు.

1925 లో స్వరాజ్య పార్టీ చిన్నాభిన్నమైంది. సైమన్ కమీషన్ 1928 లో భారతదేశం వచ్చింది. ఆ సమయంలో శ్రీ మోతీలాల్ నెహ్రూ ఆధ్వర్యాన్న భారత రాజ్యాంగం తయారుచేయబడింది. 1928 నవంబర్ 7 న శ్రీ లాలా లజపతిరామ్ మరణించారు. భగత్ సింగ్ మరియు దత్త్ లు 1929, ఆగష్టు 8 న, లెజిస్లేటివ్ సభలో బాంబులు ప్రేల్చారు. అరువదినాల్గు రోజుల ఉపవాసము తరువాత, 1929 సెప్టెంబరు 13 వ తేదీని శ్రీ జతిన్ దాస్ గారు లాహోరు కారాగారంలో మృతి చెందారు. 1929 డిసెంబరు 23 న శ్రీ గాంధీగారు ఇర్విన్ తో కలిసి సంప్రదించారు. ఇప్పటికి భారత స్వాతంత్ర్య సమర యోధులు శక్తివంతులయ్యారు. 1929 డిసెంబరు 29 న జవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతన, లాహోరు కాంగ్రెసువారు భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమీయవల్సిందిగా అధికార కంఠముతో కోరారు. 1930 జనవరి 26 వ తేదీ భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలోనే కాక, బ్రిటిష్ భారత చరిత్రలలో మరపు రానిది. ఈ రోజును కాంగ్రెసు పార్టీవారు స్వాతంత్ర్య దినంగా పరిగణించి ఉత్సవాలు జరుపుకున్నారు. ఆ సంవత్సరమే శ్రీ గాంధీగారు సహకారనిరాకరణోద్యమం చేస్తూ దండి యాత్ర సాగించారు. 1930 నవంబరులో మొదటి రౌండు టేబిల్ సమావేశం లండన్ నగరంలో జరిగింది. కాంగ్రెస్ వారు ఆ సభకు హాజరగుటకు నిరాకరించారు. 1931 డిసెంబరు 11 న శ్రీ గాంధీగారు రెండవ రౌండు టేబిల్ సమావేశానికి హాజరై కార్య విఫలులై భారతదేశానికి తిరిగి వచ్చారు. 1933 డిసెంబరులో మూడవ రౌండు టేబిల్ సమావేశం జరిగింది. ఆ సంవత్సరమే శ్రీ గాంధీగారు హరిజనోద్యమం లేవదీశారు. 1936 ఆగష్టు 2 న భారత ప్రభుత్వం నెలకొల్పబడింది. జిన్నా, జవహర్లాల్ లు ఎన్నికలలో పాల్గొన్నారు. 1939 సెప్టెంబరు 3 వ తేదీని రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. 1940 మే 10 న చర్చిల్ ప్రధాని అయ్యాడు. సుబాస్ బోస్ 1941 జనవరి 26 వ తేదీని జర్మనీకు పారిపోయారు. ఈ మధ్య సమయంలో గాంధీగారు పలు పర్యాయములు కారాగారాల పాలయ్యారు. సుబాస్ బోస్ 1943 జూన్ 13 వ తేదీని టోక్యో నగరాన్ని చేరారు. 1944 లో భారత చరిత్రలో మరువలేని బెంగాల్ క్షామం కాటు వేసింది. 1945 మే 7 న జర్మనీ లొంగిపోయింది. మధ్యలో శ్రీ గాంధీ జిన్నాలు కలిసి చర్చలు జరిపారు. 1945 ఆగష్టు 14 న జపాను లొంగిపోయింది.

లారెన్స్ 1945 డిసెంబర్ 4 న భారత రాజ్యాంగ నిర్మాణ బృందాన్ని నియమించే విషయం వెల్లడి చేశారు. 1946 జూలై 29 న ముస్లిం లీగ్ వారు సహకరించలేదు. 1946 ఆగష్టు 16 న కలకత్తాలో ప్రజల కొట్లాటలు, ధారాళ రక్త ప్రవాహం. సెప్టెంబరు 2 న (1946) కాంగ్రెసు వారు తాత్కాలిక పాలన స్థాపించారు. ముస్లిం లీగ్ వారు ఆ పాలనలో పాలు పంచుకున్నారు. ఏట్లీ (1947) ఫిబ్రవరి 20 న బ్రిటిష్ పరిపాలకులు జూన్ 1948 న భారత సామ్రాజ్యమును విడచి పోవునట్లు వ్యక్తపరచినాడు. మౌంట్బేటన్ 1947 జూన్ 2 న వైస్రాయిగా నియమింపబడ్డాడు. 1947 జూన్ 2 న భారతీయ విభజన యోచించాడు. మౌంట్బేటన్ చేసిన భారత విభజన యోచనను బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించింది. కాంగ్రెస్ ముస్లిం లీగ్ లు మౌంట్బేటన్ భారత విభజన పథకాన్ని అంగీకరించాయి. 1947 జూలై 13 వ తేదీని భారత సామ్రాజ్య చట్టం ప్రవేశపెట్టబడింది. 1947 ఆగష్టు 14 వ తేదీని పాకిస్థాన్, ఆగష్టు 15 న భారతదేశం జన్మించాయి.

జగత్తంతా నిద్రిస్తూ వుంటే, 1947 ఆగష్టు 15 అర్ధరాత్రి సమయాన్న బ్రిటిష్ వారి గొలుసుల్ని తెంపుకుని, స్వతంత్రురాలై స్వేచ్ఛా లోకం లోనికి అడుగు పెట్టింది భరతమాత. భారతదేశాన్ని కోల్పోయిన బ్రిటిష్ సామ్రాజ్యం, మకుటం పోయిన మహారాజులా విలవిల్లాడింది. గుర్తున్నాయా చర్చిల్ అన్న ముక్కలు? - "భారతదేశం మన హస్తాలనుంచి

పోవటం ఖాయం, మనకు అది వినాశకరం." 1947, ఆగష్టు 14 న శ్రీ నెహ్రూగారు పలికిన పలుకులు - "చాలా యేండ్ల క్రితం విధితో మనం సమావేశనిర్ణయం చేసికొంటిమి. ఆ కాలము ఆసన్నమైనది. చేసిన బాసలు వశము చేసుకోవలసినది. అర్ధరాత్రి గంట మ్రోగు సమయాన్న, యావత్ప్రపంచము నిద్రించునప్పుడు, భారతదేశం మేల్కొని జీవంలోనికి, స్వాతంత్ర్యం లోనికి అడుగు పెట్టింది. ఆ క్షణం మనం పాత నుండి క్రొత్తలోనికి అడుగు పెట్టేది, ఒక తరం అంతరించేది, ఒక దేశం ఆత్మ చాలా కాలం నిరంకుశత్వాన్ని భరించేది, ఉచ్చారణ కనుగొనేది - ఆ క్షణం చరిత్రలో అరుదైనది!"

"ఎవ్వడీ అర్ధ దిగంబరేశ్వరుండు?" అని చర్చిల్ ఎగతాళి చెయ్యగా, మహాత్ముడు భారత భూమి స్వాతంత్ర్యమే తన జీవిత లక్ష్యంగా భావించి, తుట్టతుదకు తుపాకీ గుండుకు బలి అయ్యారు. స్వాతంత్ర్యము వచ్చిన చాలా కొద్ది కాలానికే మతోన్మాదులు బలిగొన్నారీ మహనుభావుని. ఆంగ్లేయులు చేయలేదీ హత్య. భారతీయుడే, గాంధీగారు ప్రేమించిన స్వదేశీయుడే చేశాడీ ఉన్మాద ఘోర కృత్యము.

"స్వరాజ్యము నా జన్మ హక్కు!" అని శ్రీ తిలక్ చేసిన నినాదాలు చెవులలో రింగుమంటున్నాయి. గత యాభై ఏళ్ళలో స్వతంత్ర భారతి ఎంతో పురోగమించింది. ప్రక్కనున్న పాక్ తో, పైనున్న చీనా తో యుద్ధాలు చేసింది. వైజ్ఞానిక, విద్యా, పారిశ్రామిక రంగాలలో ముందడుగులు వేసింది. అమెరికా ఖండంలో, వలస వచ్చి, నివసిస్తున్న భారతీయులందరికీ భారతదేశం కన్నతల్లి కన్న మించిన దేవత అని భావన, గౌరవం వుండవచ్చు. "అయ్యో! భారతదేశం నా మాతృభూమే! నా దేశం! నా జన్మభూమి!" అని కలలు గని, ఆక్రందించి, ఆందోళనపడి, కలత చెంది భారతబిడ్డ అర్రులు చాచి దేశాన్నీ, దేశ ప్రజలనూ చేరదీయవల్సిన సమయమిది. మత కల్లోలాలూ, కుట్రలూ, కుతంత్రాలూ ఆయుధాలుగా వాడుకుంటున్న నాయకులు - రాజకీయ నాయకులు తమ స్వలాభాలకి దేశాన్ని కుక్కలు చింపిన విస్తరిగా చేసి పారవైచుచున్నారు. నీతిలేని నాయకులు ప్రజలను మతిస్థిమితం లేని వారలుగా చేసి, రాజ్యాంగ చదరంగంలో పావులుగా చేసి, తమ అధికార కేళిలో ఉర్రూతలూగుచున్న యమకింకరులు. కాశ్మీరు గొడవల్లో, పంజాబు విభజన కల్లోలాలలో, అస్సాము ఆందోళనలలో సగానికి పైగా అలసిపోయింది భరతమాత. మతకలహాలూ, కులపోరాటాలూ, మరియు భాషా విబేధ కలహాలు లోలోన జన్మభూమిని దొలిచేస్తున్నాయి. "దేశం ఏమైతే నాకేం!" అని ఎందరో పందికొక్కులు ఎక్కడ పడితే అక్కడ కొరుక్కు తినేస్తున్నారు. "ఇక్కడ నాకు బ్రతుకుదెరువు లేదు. విదేశాలలో ఓ జీవనోపాధి సులభసాధ్యం!" అని వలసవచ్చిన మనం, ప్రస్తుత భారతదేశ పరిస్థితి చూచి పెదవి విరిస్తే.......అది అసమర్ధతా? జాలా?

—పారనంది లక్ష్మి నరసింహం

---

నాకు ఎన్నో పాఠాలు నేర్పిన మా తాతగారు శ్రీ పారనంది జగన్నాధ స్వామి గారికి, నాకు భారత చరిత్ర బోధించిన మా తండ్రిగారు శ్రీ పారనంది రామశాస్త్రి గారికి, నన్ను మనిషిగా తీర్చి దిద్దిన మా తల్లి గారు శ్రీమతి కమల గారికి ఈ వ్యాసం అంకితం. ఈ వ్యాసంలో తప్పులను పట్టి దిద్దిన చిరంజీవి ప్రసాద్ చోడవరపుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇంకా తప్పులు మిగిలియుండి తమరికి బాధ కలిగిస్తే, మన్నింప ప్రార్థన!

---

## Answers (20 QUESTIONS ON P9)

1. The main difference is the size. 2. The Atlantic, Pacific, Indian, Arctic and Antarctic, the Pacific is the largest. 3. By moving cold and hot waters and making the climates around the earth stable enough to support life. 4. Oceanography, it is also called Oceanology. 5. 350 million years ago, the arthropod. 6.Erosion. 7.The spiral in lake Natron in the rift valley of Africa. 8. Plankton, that float in the water. Nekton, that swim in the water, Benthos that live at the bottom. 9. Hermaphrodite means the animal is born both male and female. 10. becuase there isn't enough food to support large animals. 11. The Sperm Whale. 12. Diadromous. 13. Crustaceans. 14. The Mid- Atlantic Ridge, in the center of the Atlantic Ocean. 15. One of the worlds most powerful ocean currents, that begins in the waters south of Florida, travels to Europe (north) along the eastern USA. 16. A wave is most commonly generated by the wind and tides are by moon's gravity. 17. 5 ½ feet or 1.7 meters. 18. The amount of change during the rise and fall of tides. 19. 112 feet. 20. Waves formed by underwater earthquakes or submarine volcanic eruptions.

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars
Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage
Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

We thank you for your continued patronage

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster® American Tourister Samsonite® TDK. GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN


1196/1097

# సర్‌ప్రైజ్

పూడిపెద్ది శేషుశర్మ, అట్లాంటా, జార్జియా

''విమలా మీపార్టీ ప్రిపరేషన్స్ ఎలా ఉన్నాయేమిటి? ఏ మైనా సాయం కావాలా?'' ఫోన్‌లో విమలని అడిగింది శారద.

''లేదుశారదా మరీ పెద్దగా ఏంప్లాన్ చేయటం లేదు. సురేష్ గారి సంగతేమిటో గాని లతకి మాత్రం ఈ సర్‌ప్రైజ్ పార్టీలు అంటే మరీ అంతగా ఇష్టం ఉండదు. అంచేత వాళ్ళిద్దరికీ మరీ క్లోజ్ ఫ్రెండ్స్, ఒక్క ఎనిమిది ఫామిలీస్‌ని పిలుద్దామనుకుంటున్నా. ఏమంటారు మీరు?'' అని అడిగింది విమల.

''లత, సురేష్‌ల ట్వెంటీఫిఫ్త్ వెడ్డింగ్ యానివర్సరీ చేస్తాను అని మీరు చెప్పగానే నాకు చాలా అనుమానం వేసింది. లతకి ఇష్టం ఉండదనీ, అంత బలవంతం చేసి, ఎందుకులే, అని అనుక్కున్నా'' అంది శారద.

''నిజమే శారదా. కాని ఈ దేశంలో మన ఫామిలీస్ అందరూ ఒకరికొకరు సిల్వర్ జుబిలీ వెడ్డింగ్ యానివర్సరీ చేయడం ఒక పరిపాటి అయిపోయింది. ఇష్టం ఉన్నా లేక పోయినా అది ఒక రిచ్యువల్ మాదిరిగా చేసుకుంటాం. మన ఫ్రెండ్స్‌లో ఎంతమందికి పార్టీ లిచ్చినప్పుడు లత, సురేష్ గారూ సాయం చేయలేదూ! నిజానికి సురేష్ గారికి ఉన్న పలుకుబడి వల్ల, కనీసం రెండు మూడు వందల కుటుంబాలతో ఈ పార్టీ చేయవచ్చు. కాని లతకి పెద్ద ఇష్టం ఉండదని నేను కేవలం ఎనిమిది కుటుంబాలతో సరి పెట్టుకుందా మనుకుంటున్నాను'' అంది విమల.

''ఇంతకీ మీరు నీలిమతో, అనిల్‌తో మాట్లాడారా? పేరెంట్స్‌కి వాళ్లేమీ ప్లాన్ చేయడం లేదా?''

''క్రిందటి వారం నీలిమతో మాట్లాడా. మనపార్టీ ముందురోజే తన డివోర్స్ సెటిల్‌మెంటుట. కోర్టు కెళ్లాలి. అది చూచుకొని వీలయితే, పార్టీ రోజున ఫ్లై అయి వస్తానని చెప్పింది నీలిమ. తన డివోర్స్ విషయంలో లత చాలా బాధపడిందని అందుచేత కోర్ట్ విషయం ఆవీ లతతో చెప్పవద్దని నాతో అంది. అనిల్ తప్పకుండా మన పార్టీకి వస్తానన్నాడు. ఎప్పుడొస్తాడు అనేది ఇంకా తెలీదు.'' అంది విమల.

''అనిల్ గురించి కూడా బెంగే లతకి. కాలేజ్ సగంలో ఆపేసి ఏదో ఉద్యోగం చేస్తున్నాడు. జీవితంలో ఎప్పుడు సెటిలవుతాడో ఏమిటో అని బాధ పడుతూ ఉంటుంది లత ఎప్పుడూ'' అంది శారద.

''నిజమే శారదా లతలాంటి ఉన్నత స్వభావులు అరుదు. కాని తన మాటల్లో ఏదో వెలితి కనిపిస్తుంది నాకు. భర్త పెద్ద పేరు మోసిన సర్జన్. బోలెడంత పలుకుబడి. ఏ ఆర్గనైజేషన్ తీసుకున్నా దానికి ఆయన ప్రెసిడెంటో, బోర్డు మెంబరో, ఎడ్వైజరో, ఏదో ఒకటి. డబ్బు విషయంలో కొరత లేదు. ఇంద్రభవనంలాంటి ఇల్లు. లతని చూసి ఈర్ష్య పడేవాళ్లు ఎంతమందో. కాని లతకి మాత్రం గర్వం అన్నదే లేదు.'' అంది విమల.

''నిజమే. ఇంతకీ సర్‌ప్రైజ్ అంటున్నారు? వాళ్లని ఏ మిషమీద పిలుస్తారు మీ ఇంటికి'' అడిగింది శారద.

''ఏమీ లేదు. ఆ శనివారం సురేష్‌గారికి కాల్ లేదు. మిగతా ఎంగేజ్‌మెంట్స్ ఏమీ లేకుండా చూశా. ఆయనకి టెన్నిస్ అంటే పిచ్చిగా. మా ఆయనతో టెన్నిస్ ఆడడానికి పిలవమని చెప్పా. లతని నాతో వాకింగ్‌కి రమ్మని పిలుస్తా. మేము తిరిగి వచ్చే సరికి మీరంతా రెడీగా ఉండచ్చు'' అంది విమల.

''కాని లత పసిగట్టదంటే నాకు నమ్మకం లేదు విమలా'' అంది శారద.

''కావచ్చు, ఆ మధ్య చూచాయగా నాతో అంది. తనకు ఎవ్వరూ పార్టీ చేయకుండా ఉంటే బాగుంటుందని. కాని నేను ఊరుకోలేను బాబూ .....సరే శారదా నేనుంటా, బయటకెళ్లాలి'' అంటూ ఫోన్ పెట్టేసింది విమల.

* * *

ఆ రోజు శనివారం .విమల అనుక్కున్న ప్రకారం అన్నీ సవ్యంగా జరిగి పోయాయి. సురేష్, మాధవరావు టెన్నిస్ నుండి, లత, విమల వాక్‌నుండి తిరిగి వచ్చే సరికి ఫ్రెండ్సంతా చేరి సర్‌ప్రైజ్ చేశారు లతని, సురేష్‌ని.

''లతా, నాకు తెలుసు ఇది మీకు ఇష్టం ఉండదనీ. కాని యు ఆర్ సచ్ ఎ గుడ్ ఫ్రెండ్ టు మి, నాతృప్తికి '' అంది ఎపాలజెటిక్‌గా విమల లతతో.

''ఫరవాలేదు విమలా'' అంది లత.

డిన్నరయినతర్వాత స్నేహితులంతా కలసి కొన్న బంగారపు ఉంగరం సురేష్‌కి, చిన్న చైన్ లతకి ఇచ్చింది విమల. అందరూ సురేష్‌ని లత మెడలో చైన్ పెట్టమని గొడవ చేశారు. సురేష్ నవ్వుకుంటూ లతమెడలో చైన్ వేశాడు. ఎంత బలవంతం చేసినా ఆ రింగ్ సురేష్ వేలికి తొడగడానికి మొహమాటు పడిపోయింది లత.

ఇంతలో డోర్ బెల్ రింగయింది. ''సర్‌ప్రైజ్ '' అంటూ నీలిమ, అనిల్ లోపలికొచ్చి, లతని, సురేష్‌ని వాటేసుకున్నారు.

పిల్లలని చూడగానే ఉప్పొంగే ఆనందం, సంతోషం లతలో కనిపించలేదు శారదకి.నీలిమకూడా ఎప్పుడూ చలాకీగా, హుషారుగా తిరిగే పిల్ల చిక్కిపోయి ఎంతో పెద్దదానిలా అనిపించింది శారదకి,

''మామ్, యూ లుక్ గ్రేట్, డాడ్ యూ టూ'', అని తల్లి ప్రక్కనే కూర్చుంది నీలిమ.

నీలిమ డివోర్స్ గురించి అందరికీ తెలుసు. అందుకే ఎవ్వరూ నీలిమ భర్త గురించి అడగలేదు. స్వంత తల్లితో అయినా ఏం మాట్లాడాలో తెలియక ముభావంగా కూర్చుంది నీలిమ.

అనిల్ తండ్రి ప్రక్కగా కూర్చున్నాడు. ఒక్క క్షణం అంతా నిశ్శబ్దంగా ఉన్నాడు. ఆ నిశ్శబ్దాన్ని బ్రేక్ చేస్తూ మాధవరావు సురేష్‌ని ఏదయినా మాట్లాడ మన్నారు. ఈ దేశంలో తను అంత పైకి వచ్చినందుకు ముఖ్యకారణం, ఆ ఎనిమిది కుటుంబాలేనని, తను ఎంత బిజీగా ఉన్నా, తనకి

అన్ని విధాలా సహాయం చేసి, చేయూత నిచ్చినందుకు అందరికీ తన ధన్యవాదాలు చెప్పాడు సురేష్.

''వెల్ ఐ హేవ్ ఎ సర్‌ప్రైజ్ ఫర్ ఆలాఫ్ యూ. వచ్చే సంవత్సరం నేను గవర్నర్స్ టాస్క్ ఫోర్స్ ఆన్ హెల్త్ కేర్ రిఫార్మ్ ఎడ్వయిజరీ బోర్డ్‌లో ఉండబోతున్నాను. ఇంత గొప్ప అవకాశం నాకు వచ్చిందంటే నాకే నమ్మకం కలగటం లేదు. కాని నిజానికి ఇది నాకు చాలా గర్వకారణం. ఇకముందు మన స్నేహితులందరి ప్రోద్బలం నాకు చాలా కావాలి మరి'' అన్నాడు వైన్ సిప్ చేస్తూ సురేష్. అందరూ గట్టిగా చప్పట్లు కొట్టారు. మన తెలుగు వాడికి అంత పెద్ద పొజిషన్ రావడం మన తెలుగు జాతికే గర్వకారణం అన్నారంతా. ''దిసీజ్ ది బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ ఫర్ ఆల్ ఆఫ్ అజ్'' అన్నాడు మాధవరావ్. అది విన్న నీలిమ, అనిల్ తండ్రి గురించి చాలా గర్వించారు.

''లతా మీరు మా వేపిక చూడరు. గవర్నర్ మేన్షన్‌లో ఫస్ట్‌లేడీతో పార్టీలు ....'' అంటూ నవ్వింది సుజాత.

''సురేష్ గారి సర్‌ప్రైజ్ బాగుంది. మరి లతా మీ మాటో. మా అందరి ముందు మీరు ఆయనకో చిన్న కిస్ ఇవ్వండి చాలు ...'' అంటూ హేళన చేసింది సరళ.

''లతకి అసలే మొహమాటం. మీరు మరీ ఇబ్బంది పెట్టకండి.'' అంది శారద.

టైమ్ టెన్ అయింది. లతని మాట్లాడమని అందరూ బలవంత పెట్టేరు. ఇంక తప్పదన్నట్లు లేచి నిలబడింది లత.

''నేనంటే మీకు ఎంత అభిమానమో నాకు తెలుసు, మీ అభిమానానికి నా కృతజ్ఞతలు. ఇప్పుడు నాకు ఏం మాట్లాడాలో తెలియడంలేదు. నిజానికి మీ కందరికీ చెప్పాల్సిన ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. కాని ఎలా చెప్పాలో తెలియటంలేదు ....'' గొంతు గాద్గికంగా అయిపోయింది లతకి.

''జీవితంలో నాకు నేను కోరుకున్నది ఏదీ జరగలేదు. నాకు దైవ భక్తి, ఆధ్యాత్మిక చింతన చిన్నప్పటినుండీ ఎక్కువ. నా పిల్లలు, మన సాంప్రదాయంలో దైవభక్తి తో పెరిగి, పెళ్లిళ్లు చేసుకోవాలనే కోరిక చాలా బలంగా ఉండేది నాకు. నా భర్త కూడా నాకు అనుకూలంగా ఉండాలనే ఆశించేదాన్ని. కాని నేనాశించిన దేదీ జరగ లేదు. నాకు ఎన్నిసార్లో పిట్స్‌బర్గ్ టెంపుల్‌కి వెళ్లాలని, కనీసం పిల్లల పుట్టిన రోజున అందరం కలసి సత్యన్నారాయణ వ్రతం చేసుకోవాలని, ఎంతగానో ఉండేది. కాని అడిగితే మా ఆయన నన్నో వెర్రిదాన్ని చేసి, నా మాట కొట్టి పారేశేవారు. నాకు పబ్లిక్ లైఫ్ అసలు ఇష్టం లేదు. కాని నాబ్రతుక్కు అది తప్ప లేదు. నా కోరికకి భిన్నంగా మా అమ్మాయి అమెరికన్ పెళ్లి చేసుకొని ఏడాది కాకుండా విడాకు లిచ్చేస్తోంది. మా అబ్బాయికి మన సంస్కృతితో పని లేదు. ఇందుకు నే నెవ్వరినీ తప్పు పట్టటం లేదు. ఇదంతా నా కర్మ, నా అదృష్టం. కాని ...పాతికేళ్లు ఆత్మవంచన చేసుకుంటూ బ్రతికా. మా ఆయన తన కోరికలన్నీ నెరవేర్చుకున్నారు. పిల్లలు ఎవరి దారి వారు పట్టేరు. వాళ్లెవరకీ నా ఇష్టాయిష్టాలతో పని లేక పోయింది. అందుకే నేనీ నిర్ణయం తీసు కుంటున్నా. నేను రేపు ఇండియా వెళ్తున్నా ... ''అంటూ ఆగింది లత.

కోపంతో ఊగిపోతున్నాడు సురేష్. కుర్చీలోంచి లేస్తూ , ''వాట్ నాన్సెన్స్ ఆర్ యూ టాకింగ్'' అన్నాడు.

''అయామ్ బీయింగ్ వెరీ సెన్సిబుల్. రేపు ఇండియా వెడుతున్నాను. మా అమ్మ గారికి వంట్లో బాగు లేదు. అంచేత తిరిగి ఎప్పుడు వస్తానో తెలీదు'' అంది లత.

''యూ కాంట్ డూ దట్ ...'' అనబోయాడు సురేష్.

''యస్, ఐకెన్. లిసెన్ టు మీ. నాకు మీ పదవుల మీద, పరపతి మీద, మీ పార్టీల మీద ఇంటరెస్ట్ లేదు. రెండువారాల క్రితం మా అమ్మకి స్ట్రోక్ వచ్చిందనీ, చెయ్యి కాలు పడిపోయాయనీ, ఇండియానుండి ఫోన్‌కాల్ వచ్చింది. మా నాన్నగారికి ఎవరూ సాయం లేరు, నేను ఒక అయిదారు నెలలు ఉండి వస్తానని అంటే – అదేం కుదరదు ఆయిదారువారాల్లో వచ్చీయాలి, నాకు ఇక్కడ చాలా పనులున్నాయి – అని కొట్టి పారేశారు మీరు. నేను ఇక్కడ ఉండి ఏంచేయాలి? మీ ఘన కార్యాలమీద నాకేమాత్రం ఆసక్తి లేదు. నా పిల్లలు రెక్కలొచ్చి ఎగిరి పోయారు. వాళ్లకి నాతో పని లేదు. అంచేత నేను ఇండియా వెళ్తున్నా. నేను ఎప్పుడు తిరిగి వస్తానో, అసలు వస్తానో రానో, అక్కడే సెటిలయిపోతానో నాకు తెలీదు. సురేష్‌గారూ, ఇన్నాళ్లూ మీరు నన్నొక ఆటబొమ్మలా ఆడించేరు. ఇకముందు మాత్రం మీరు నన్ను మీ కంట్రోల్లో ఉంచలేరు. నేనెళ్తున్నా. నాకు మీ ఆస్తుల మీద ఆశ లేదు. నా బ్రతుకు తెరువు నేను చూసుకో గలను. మీకు ఎలా కావలిస్తే అలా చేసుకోండి. డివోర్స్‌కి ఫైల్ చేస్తారా? బి మై గెస్ట్. మీ అడుగు జాడల్లో ఉండి తోలుబొమ్మలా తైతక్కలాడే ...ఓపిక నాకు పోయింది''.

ఎప్పుడూ శాంతంగా కనిపించే లత రుద్రకాళిలా అనిపించింది అందరికీ. నీలిమకి ఏం చెయ్యాలో తెలీక వాళ్లమ్మని ఓదార్చటానికి ప్రయత్నించింది. పట్టరాని కోపంతో తలుపు తెరిచి బయటకు దూసుకుంటూ వెళ్లి పోయాడు సురేష్. తండ్రివెనకాతలే వెళ్లాడు అనిల్. ఇంతలోడోర్‌బెల్ మోగింది. ఎవరో తలుపుతీస్తే ఒక అమెరికన్ లేడీ, మధ్యవయస్కురాలు, లోపలికొచ్చింది. అనుక్కోని విధంగా ఆ పార్టీ అలా మలుపు తిరగడంతో ఎవ్వరికీ ఏం అనాలో, ఏం చెయాలో తెలీడంలేదు.

''అయామ్ సారీ. ఐ కేమ్ టు టేక్ లతా విత్ మి'' అంది ఆ తెల్లావిడ.

ఏడుస్తున్నదల్లా, దుఃఖాన్ని దిగమింగుకుంటూ లత, '' సాలీ, నా కొలీగ్. ..ఈ రాత్రికి సాలీ ఇంట్లో ఉంటా. రేపే నా ఇండియా ప్రయాణం. నా ప్రయాణ సన్నాహాలన్నీ అయిపోయాయి. సామాన్లన్నీ వాళ్లింట్లో ఉన్నాయి. అ యామ్ సారీ ఇఫ్ ఐ అఫెండెడ్ ఎనీ బడీ. ఐ రియల్లీ డింట్ ప్లాన్ ఇట్ దిస్ వే. బట్ ఐ హేవ్ టు గో.....గుడ్ బై ... నీలిమ..నువ్వూ, తమ్ముడూ , రేపు సాలీ ఇంటికి రండి .. మీతో మాట్లాడాలి '' అంటూ నీలిమని దగ్గరకి తీసుకొని , ఆ తెల్లావిడ వెనకాతల వెళ్లి పోయింది లత.

''వాటె సర్‌ప్రైజ్ '' అనుకున్నారెందరో.

''ఇట్ డింట్ సర్‌ప్రైజ్ మి'' అనుకుంది శారద.

---

(అమెరికా తెలుగు కథానిక నాల్గవ సంపుటం నుంచి వంగూరి ఫౌండేషన్‌వారి అనుమతితో)

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- Business
- Executive
- Professional
- Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# డోనర్ ఫెటీగ్*

ఆడి ఆడి అలసిపోయాను
పాడి పాడి మూరపోయాను
తిరిగి తిరిగి ఆగిన బొంగరంలా
ఇచ్చి ఇచ్చి అలసి పోయాను.

అంతర్జాతీయ సంస్థ యునిసెఫ్ కు
జాతీయ సంస్థ యునైటెడ్ వే కు
రాష్ట్రీయ సంస్థ సాల్వేషన్ ఆర్మీ కి
చందాలు ఇచ్చి ఇచ్చి అలసిపోయాను.

అడుగుతున్నాయి ఆంధ్రుల సంఘాలు
అపీల్సు చేస్తున్నాయి ఇండోఅమెరికన్ సేవాసంస్థ లు
అర్థిస్తున్నాయి అన్నిభాషల సంఘాలు
ఇవ్వాలో మానాలో తెలియని మనోస్థితి.

కర్ణుడు ఇచ్చి ఇచ్చి దానకర్ణుడయ్యాడు
నిదాన కర్ణుడయ్యేవాడా అమెరికా వాసంలో ?
శిబి చక్రవర్తి ఇచ్చాడట శరీర భాగం
అమ్ముకుంటే మూత్రపిండం, వస్తుందా లాభం ?

*Donor Fatigue= దాతల అలసట

దానం ఎందుకు? ధర్మం ఎందుకు?
అన్నదానం, వస్త్ర దానం, నేత్ర దానం
ఆమాటకొస్తే గర్భాదానం ఎందుకు?
సమాధానాలు వేరు వేరు ప్రాక్పశ్చిమాలలో.

ఈడి ఈడి అలసిపోయానని చెప్పి
ఈతమానితే సంసారసాగరంలో మునగడం
ఆడి ఆడి ఇక ఆడలేనని మానితే
శారీరక ఆరోగ్యం క్షీణం ఖాయం.

ఆకలితో అలమటించువానికి అన్నదానం
వాకిలిలో నిలచిన వివస్త్రకు వస్త్ర దానం
కాంతిలో కటికచీకటిని కనువానికి నేత్రదానం
అలసినా చెయ్యాలి ఆగకుండా దానం !

నీ ఆత్మ నీది మాత్రమే కాదని
పరమాత్మలో భాగమని
పాత్రోచిత దానం శ్రేష్ఠమని
నమ్మిన జీవికి తెలుసు అలసట రాదని.

----గవరసాన సత్యనారాయణ, Norwood, MA





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154




Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program
Begins
June 14

# Logistic Computer Training

***A Computer Training School With a Difference***

***Guaranteed job for the Top 10% students****

*Placement Assistance is available for all students through our consulting division*

***Logistic Solutions, Inc. (LSI)***
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
**Visit us at : www.logistic-solutions.com**

* Subject to compliance with LSI's criteria.

***With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in***

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

Learn from the basics and become a Computer Pro in 160 hours

***1-888-LSI TRAIN***


# గోకులా ష్టమి

దేవకి గర్భమున జన్మించి
పూతన, తాటకిలను వధించి
కాళిందుని మదమణచి
ఒంటి వేలుతో గోవర్ధనమెత్తి
ఆర్తుల రక్ష చేసిన గోపాలుడవీవు
మన్ను తిన్న నోటనే చూపితివి
యశోదకు అండ బ్రహ్మాండం.
నిను రోటికి కట్టగ మానులకే
శాపవిమోచనం కల్పించినావు.
యమునలో స్నానమాడు వేళ
చిలిపిగ చీరలు దొంగిలించి
గోపికల మనస్సు దొంగిలించిన
చిలిపి చూపుల చిన్ని కృష్ణా
ఏమని వ్రాయను నీ లీలలు
గోకులమందే కాదు, మాకును
నీ జన్మాష్టమి కన్నుల పండుగ కాదే!

– దూపాటి శేషకుమారా చార్యులు
సారపాక, ఇండియా.


**NU DESIGNS**
**Where Creativity Blooms!**
**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

***Wedding Mantapams**
***Distinctive Arches & Props**
***New Innovative Fresh Floral Design**
***Unique Hall & Stage Decorations**
***Custom Silk Floral Designs**
***Balloon Arches and Centerpieces**
***Customized Gifts**

****Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers****

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar **(201) 884-0885**



# జాతీయ గీతము


జనగణమన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా!

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!

వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధి తరంగా!

తవశుభనామే జాగే
తవశుభ ఆశిష మాగే
గాహే తవజయ గాథా

జనగణ మంగళ దాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!



# జయగీతి

జయ జయ జయ ప్రియ భారత
జనయిత్రీ. దివ్యధాత్రి!
జయ జయ జయ శత సహస్ర
నరనారీ హృదయ నేత్రి!

జయ జ యు సస్యామల సుశ్యామచలచ్చేలాంచల!
జయ వసంతకుసుమలతా చలితలలితచూర్ణకుంతల!
జయ మదీయహృదయాశయలాక్షారుణపదయుగళా!

జయ జయ జయ ప్రియభారత
జనయిత్రీ! దివ్యధాత్రి!

జయదిశాంతగతశకుంత దివ్యగానపరితోషణ!
జయ గాయకవైతాళికగళవిశాలపథవిహరణ!
జయ మదీయమధురగేయ చుంబితసుందర చరణా!

– దేవులపల్లి వేంకటకృష్ణ శాస్త్రి




सत्यमेव जयते

# వందే మాతరం

వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందేమాతరమ్
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం

– బంకిమ్‌చంద్ర చటర్జీ




WORLD BOOK map

# భారత జాతీయ గీతం

హే భారత! హే భారత!
భారత భవ్య ప్రసక్తః
భారత వర్ష ప్రభాతః

పంచావింశతి తత్వ భావనః
పంచావింశతి రాష్ట్ర పావనః
పరాపర! పరాత్ పరః
భవ ప్రత్యయ భయాపహః!!

అభయో యోద్ధుకామో'ద్వితీయః
వినయో మేరు తనయః!!

భవంతీ! చైతన్య స్రవంతీ!!
జనయిత్రీ! హే భారతి!!

మాయా విగ్రహ ధారిణీ!
మాయా తరంగ రూపిణీ!
మధురామృత వర్షిణీ!
మధుర సుధా వాణీ!!

హే భారత! హే భారతి!
హే భారత! హే భారతి!!

— అనిరుద్ధ
*Austin, TX*

# త్రివర్ణ పతాకం

నేను స్వాతంత్ర్య స్వర్ణలతను
నాకు ఆకులు పచ్చన
నా చివుళ్ళు ఎర్రన
నా పువ్వులు తెల్లన

మువ్వన్నెల – పతాకానికి
ముద్దుల ప్రతీకాన్ని నేను
అందమైన అశోక చక్రానికి
అమృతాభిషేకాన్ని నేను

– జంధ్యాల పాపయ్య శాస్త్రి

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్

–గురజాడ అప్పారావు

ఏదేశ మేగినా, ఎందు కాలిడిన
ఏ పీఠ మెక్కినా, ఎవ్వ రేమనిన
పొగడరా! నీ తల్లి భూమి భారతిని,
నిలుపరా! నీ జాతి నిండు గౌరవము!

– రాయప్రోలు

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

| Mr. SRINIVAS POLAVARAPU | & | Mr. VISHNU DEVNANI |
|---|---|---|
| **PACIFIC CONTRACTS, INC.** | | **INT'L TEL. & COMMUNICATIONS** |
| PARSIPPANY, NEW JERSEY | | JERSEY CITY, NEW JERSEY |

**F97039306**: Telugu Brahmin parents invite correspondence for their daughter 25'/5'5", fair complexion, born and raised in US - fromUS raised medical professionals. Please respond with phot and biodate to address below.

**F97039406:** Alliance invited for Telugu Srivaishnava Brahmin girl in India, 25 yrs, 5'5", very beautiful, well educated, seeking Telugu Brahmin boys, well-settled docotrs, engineers, professionas. Reply with returnable photograph and horoscope details. Please also call: (908) 845-4525

**F97059504:** Sister invites correspondence for her sister's daughter, 21 yrs., bautiful, 5'6", in final year MS in microbiology in India. Kasyapasa Gothram. Please call (718) 939-3763 during evening hours Estern Time.

**F97059604:** Inquiries invited fromgrooms for a pretty American raised petite bride of 29 years, who has a Master's in Bio-Engineering. Parents South Indian Brahmins. Call after 7PM EST (508) 881-3968.

**F97079702:** Andhra Brahmin parents invite allliance from Non-Harithasa. Telugu Brahmin professionals from Tri-State, with good family background for their daugher, 31, PhD and working in NYC. Please contact the following numbers.

**F97089801:**Looking for fair, tall, handsome young dentist/ doctor, 26-29 yrs, Telugu kapu, from good family for sister 22 yrs, very slim, fair doing final yr Dental (B.D.S.) in India. If interested call 201-244-9572 after 7 PM.

**F97089901:**Telugu Brahmin parents invite correspondence for their professional daughter 25, 5'3", fair, born & raised in USA - from US raised or settled professionals. Please respond with bio-data & photo.

**M97057204:** Telugu Niyogi, Koundinyasa Gothram family invites correspondence for their brother's son, brilliant, handsome, living in India. The boy did BE and MBA (stood first in the univ.). Please call (718) 939-3763 after 6PM EST.

**M97057304:** US born, 7/26/68, 5'9", 140 lbs., Kamma, fianl year/Chief Resident in Neurosurgery seeks marriage with beautiful, US cultured, educated girl, final year medical/resident. E-mail: ryalaman@pica.army.mil .Pl also call (908) 879-7034 and ask for Rao Yelamanchili

**M97067503:** Alliance invited for a BE (Comp.Sci), Aruvela Niyogi, Goutamasa Gothram, working for American Airlines, Dallas, 27 yrs, 5'8", very fair boy, from fair complexioned, 5'2"-5'5" girls, any degree and from good family background. Please all (817) 545-4560 or send E-mail to: Srinivas_prasad@amrcorp.com.

**M97077602:** Uncle invites correspondence from engineers or studying MS, preferably velama boys for a beautiful 22yrs. 5'2", BS, Green Card Holder. Citizenship soon. Please reply with photo to the following address: 850, 49th St., #6A, Brooklyn, NY 11220.

**M97077702:**Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8.5", fair complexion, green card holder, software systems qualified and working for an international computer company in Atlanta. Please call (610) 391-1473

**M97087801:**Telugu brahmin parents settled in US for their son, in 4th year Medical school USA, very fair 5'-4", (1971). invite biodata from USA or from India.

**M97087901:**Telugu Brahmin parents invite correspondence for their physician son 28, 5'6" born and raised in USA - from US raised or settled professionals. Please respond with bio-data & photo.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

# ముందడుగు

నడు ముందుకు – నడు ముందుకు
నడవాలోయి – మును ముందుకు ||నడు||
కార్మిక సోదరులారా – నవ భారత నేతలార
యువతీ యువకుల్లారా – నడవాలోయి మునుముందుకు ||నడు||
మత భేదము మరచిపోయి – మమతలెన్నొ పెంచుకొని
కుల భేదము కూలద్రోసి – మార్గమేదొ ఎంచుకొని
వర్గభేదమంతరించ – మన జీవితమే తరించ ||నడు||
పరిశ్రమల పురోగతికి పట్టుదలతో కృషిచేయగ
చేయి చేయి కలిపి మీరు – చేదోడుగ మెలగాలోయి
భుజం భుజం కలిపి మీరు – ప్రగతి బాట నడవాలోయి ||నడు||
మహాత్ముడే చెప్పినది – మరపురాని మంచిమాట
త్యాగధనులు చూపినది – కర్తవ్యపు పసిడి బాట
దేశమాత పిలుస్తోంది – జాతి మిమ్ము చూస్తోంది ||నడు||
కన్యాకుమారి నుండి కాశ్మీరపుటంచు వరకు
దిక్కులన్ని పిక్కటిల్ల – సముద్రాలె ఘోషించగ
ఐకమత్య నినాదమె – విశ్వమంత వినిపించగ ||నడు||
నీవు–నేను–అతడు–ఆమె– మనమంతా ఒకటేయని
ఒకమాటగ చాటాలోయి – ఒక బాటనె నడవాలోయి
ముందు చూపు కావాలోయి – ముందడుగును వేయాలోయి ||నడు|

– కనకారావు సలాది, విశాఖపట్టణం

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
450 West End Ave. #60
North Plainfield, NJ 07060
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From____________To____________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ____________________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) FAMILY $25/Year
( ) SINGLE $20/Year ( ) STUDENT $20/Year

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Raghav Ponnaluri, 450 West End Ave. # 48, North Plainfield, NJ 07060.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person. When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES. Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL


Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*


**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**


AMERICAN EXPRESS

FINANCIAL ADVISORS